ఆంధ్రజ్యోతి
andhrajyothy.com మంగళవారం ఉష్ణోగ్రత గరిష్ఠం 31.5 కనిష్ఠం 24.1



రేపు జాబ్‌మేళా

సుభాష్‌నగర్, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని నిరుద్యోగులకు ప్రైవేటు రంగంలో ఉద్యోగాల కోసం గురువారం ఉద్యోగమేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వీపీ మధుసూదన్‌రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ, ఎంబీఏ అర్హతలు ఉండాలని తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు 14న ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం వరకు జిల్లా ఉపాధి కార్యాలయం శివాజీనగర్ నందు హాజరుకావాలని తెలిపారు. వివరాల కోసం 9948748428, 9959456793 నెంబర్లకు సంప్రదించాలన్నారు.



- దొంగ ఓట్లతో అధికారంలోకి కేంద్ర ప్రభుత్వం
- చోరీ బయటపడగానే వెబ్‌సైట్ నిలిపివేత
- రాహుల్‌గాంధీ నిజాయితీ గల నేత
- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి
- పోలీసులకు, కాంగ్రెస్ నాయకుల మధ్య తోపులాట
- ప్రధాని దిష్టిబొమ్మను దహనం చేసిన నాయకులు

8

ప్రధాని మోదీ గుప్పిట ఎన్నికల కమిషన్

- దేశ సమైక్యత కోసమే నగరంలో తిరంగా ర్యాలీ
- ఎందరో మహనీయుల త్యాగఫలం స్వాతంత్ర్యం
- జాతీయతను, దేశభక్తిని చాటేందుకే ప్రదర్శన
- అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ
- భారత్ మాతాకి జై... వందే మాతరం నినాదాలతో మార్మోగిన నగరం

8



ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరాలి



బ్లాక్‌స్పాట్‌ను పరిశీలిస్తున్న పోలీసు కమిషనర్ సాయి చైతన్య

ఆర్మూర్ నుంచి కమ్మర్‌పల్లి వరకు

26 బ్లాక్ స్పాట్లు

- రోడ్డు ప్రమాదాల నివారణపై సీపీ నజర్
- కలెక్టర్‌తో కలిసి ఎన్‌హెచ్-63 పరిశీలన
- దుకాణాలు, బోర్డుల సెట్‌బ్యాక్‌కు ఆదేశం
- అవసరం ఉన్న చోట స్పీడ్ బ్రేకర్లు, రిఫ్లెక్ట్ స్టిక్కర్లు

కమ్మర్‌పల్లి/ ఆర్మూర్, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): ఇటీవల పోలీసు కమిషనరేట్ పరిధిలో రోడ్డుప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నందున సీపీ వాటి నివారణపై దృష్టిసారించారు. మంగళవారం ఎన్‌హెచ్-63పై కమ్మర్‌పల్లి నుంచి ఆర్మూర్ వరకు 25కి.మీ. వరకు ఉన్న రహదారిని ఆర్‌అండ్‌బీ, ఎన్‌ఐసీ, పంచాయతీరాజ్, మోటార్ వెహికల్, 108 శాఖ అధికారులతో కలిసి కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, పోలీసు కమిషనర్ సాయి చైతన్య బ్లాక్‌స్పాట్లను పరిశీలించారు. వర్షాల కారణంగా రోడ్లపై ఏర్పడిన గుంతలను యుద్ధప్రాతిపదికన పూడ్చివేయాలని అన్నారు. రహదారికి ఇరువైపుల ఉన్న దుకాణాలు, అడ్వర్టైజ్‌మెంట్ బోర్డులను విగ్రహాలను వెనక్కి జరిపించాలని అన్నారు. గ్రామాల్లో పాదచారులు రోడ్డు దాటే స్థలాల్లో జీబ్రా లైనింగ్‌లు ఏర్పాటు చేయించాలని, కొన్ని చోట్ల జంక్షన్‌లు మూసివేయడానికి బారికేడ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. అవసరం ఉన్నచోట స్పీడ్‌బ్రేకర్లు, రిఫ్లెక్షన్ రేడియం స్టిక్కర్లను ఏర్పాటు

మిగతా 8వ పేజీలో...



బీసీ రిజర్వేషన్‌ల చుట్టే స్థానిక సంస్థల ఎన్నికలు ముడిపడి ఉన్నాయి. గత లోకల్ బాడీల ఎన్నికలలో రిజర్వుడు స్థానాలతో పాటు జనరల్ స్థానాల్లోనూ బీసీల హవా కొనసాగింది. 22 శాతం రిజర్వేషన్ల సమయంలోనే గరిష్ఠ స్థానాలను దక్కించుకున్న బీసీ అభ్యర్థులు ఈ పర్యాయం 42శాతం రిజర్వేషన్ వస్తే పతాక స్థాయి విజయాలను సాధించనున్నారు. కాగా, ఎన్నికల షెడ్యూల్ ఏ క్షణంలో అయినా విడుదలయ్యే అవకాశాలు ఉండటంతో బరిలో దిగడానికి బీసీ యువత సిద్ధంగా ఉంది.



'స్థానిక' సమరంలో
బీసీలు డబుల్

- వెనుకబడిన వర్గాల రిజర్వేషన్ల చుట్టే స్థానిక సంస్థల ఎన్నికలు
- గత జడ్పీటీసీ ఎన్నికల్లో 13సీట్లలో గెలిచిన బీసీలు
- సర్పంచ్ ఎన్నికల్లో 186సీట్లలో విజయం
- 155 ఎంపీటీసీ స్థానాలలో దక్కించుకున్న బీసీ యువత
- 42శాతం బీసీ రిజర్వేషన్‌లు అమలైతే పెరగనున్న ప్రాతినిధ్యం
- గత ఎన్నికలకు రెట్టింపు స్థానాల్లో పాగాకు అవకాశం



రిజర్వేషన్‌లపై ఉత్కంఠ

స్థానిక సంస్థల ఎన్నికలపై జిల్లా యంత్రాంగం ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేసింది. ప్రభుత్వం నుంచి షెడ్యూల్ విడుదల కాగానే ఎన్నికలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం 2018లో పంచాయతీరాజ్ చట్టం ప్రకారం పదేళ్లపాటు ఒకే రిజర్వేషన్ ఉండేలా చట్టం చేయగా, కాంగ్రెస్ ప్రభుత్వం దానికి సవరణలు చేస్తామని ప్రకటించింది. ఈనేపథ్యంలో ఎన్నికల్లో రిజర్వేషన్‌లు ఏ విధంగా ఉంటాయోనన్న ఆసక్తి, ఉత్కంఠ అభ్యర్థుల్లో నెలకొంది.

నిజామాబాద్, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): రాష్ట్ర ప్రభుత్వం 42శాతం బీసీ రిజర్వేషన్‌లను రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అమలు చేస్తే బీసీల ప్రాతినిథ్యం పెరిగే అవకాశాలు ఉన్నాయి. బీసీలకు రిజర్వేషన్‌ల స్థానాల పెంపుతోపాటు జనరల్ స్థానాల్లో సైతం బీసీ అభ్యర్థులు గెలిచే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. 2019 స్థానిక సంస్థల ఎన్నికల్లో జిల్లాలో 27జడ్పీటీసీలు ఉండగా, 13మంది బీసీలు జడ్పీటీసీలుగా గెలుపొందారు. 299ఎంపీటీసీలు 72మంది బీసీలు రిజర్వేషన్ స్థానాల్లో గెలుపొందగా, మరో 83మంది జనరల్ స్థానాల్లో బీసీలు గెలుపొందారు. 528 పంచాయతీలకు ఎన్నికలు జరగగా 89మంది బీసీలు రిజర్వేషన్

2019 స్థానిక ఎన్నికలలో గెలిచిన బీసీల వివరాలు..

	మొత్తం స్థానాలు	బీసీ రిజర్వుడు స్థానాలు	జనరల్‌లో విజయం	మొత్తం
సర్పంచ్‌లు	528	89	97	186
జడ్పీటీసీలు	27	06	07	13
ఎంపీటీసీలు	299	72	83	155

మిగతా 8వ పేజీలో...



ఇందిరమ్మ ఇళ్లను పరిశీలిస్తున్న ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ

ఇళ్లను తొందరగా కట్టుకోండి..

- శిక్షణ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ
- రాణాకుర్దు, మోపాల్‌లో ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన

మోపాల్, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రాణాకుర్దు, మోపాల్ గ్రామాలల్లో చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను మంగళవారం ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ పరిశీలించారు. లబ్ధిదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన ఇళ్లను పూర్తి చేసుకోవాలని సూచించారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే సంబంధిత అధికారులను సంప్రదించాలని అన్నారు. ఆమె వెంట ఎంపీడీవో రాములు నాయక్, ఇతర అధికారులు ఉన్నారు.

లిఫ్ట్‌లను ఆన్‌చేసి చెరువులను నింపాలి



- బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి

నిజామాబాద్, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): వర్షాకాలం ప్రారంభమై మూడు నెలలు కావస్తున్నా జిల్లాతో పాటు బాల్కొండ నియోజకవర్గంలో చెరువులు ఇంకా పూర్తిస్థాయిలో నిండలేదని, శ్రీరాంసాగర్ ప్రాజెక్టు కింద ఉన్న లిఫ్టలను ఆన్‌చేసి చెరువులను నింపాలని బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. అధికారిక లెక్కల ప్రకారం జిల్లాలో మొత్తం 1086 చెరువులు ఉంటే 377 చెరువులు 25 శాతం, 425 చెరువులు 50 శాతం, 204 చెరువులు 75 శాతం మాత్రమే నిండాయన్నారు. బాల్కొండ నియోజకవర్గంలో 292 చెరువులకు గాను ఒక్క చెరువు కూడా పూర్తిగా నిండలేదన్నారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు కొద్దిరోజులుగా వరద వస్తుందని ప్రస్తుతం 5658 క్యూసెక్కుల ప్రవాహంతో 45 టీఎంసీల నీటి నిలువ ఉందన్నారు. అలాగే ఇంకొన్ని రోజులు కూడా వరద కొనసాగే అవకాశాలు ఉన్నాయని కావున ఎస్సారెస్పీ ప్రాజెక్టుపై ఉన్న గుత్ప, అలీసాగర్, చౌట్‌పల్లి హన్మంత్‌రెడ్డి లిఫ్ట్, లక్ష్మి కెనాల్ మరియు అనేక లిఫ్టలను స్టార్ట్ చేసి ఆర్మూర్, బాల్కొండ, నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని అన్ని చెరువులను నింపాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు.



సుబ్బారావు (ఫైల్)

కాకతీయ విద్యాసంస్థల అధ్యక్షుడు
సుబ్బారావు కన్నుమూత

సుభాష్‌నగర్, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): నగరంలోని కాకతీయ విద్యాసంస్థల అధ్యక్షుడు మండవ వెంకట సుబ్బారావు మంగళవారం కన్నుమూశారు. విద్యాసంస్థల ఛైర్‌పర్సన్ విజయలక్ష్మికి తండ్రి సుబ్బారావు అనారోగ్యంతో కొద్దికాలంగా బాధపడుతున్నారు. విద్యాసంస్థ ప్రారంభించిన నాటి నుంచి ఆయన విద్యాసంస్థల అభివృద్ధి కోసం కృషి చేశారు. చిన్న విద్యాసంస్థగా మొదలైన కాకతీయ ఉమ్మడి జిల్లాలో పేరొందిన విద్యాసంస్థగా మారడంలో ఆయన కృషి ఎంతగానో ఉంది. ఆయన మృతి పట్ల పలువురు ప్రముఖులు సంతాపం తెలియజేశారు. బుధవారం ఆయన అంత్యక్రియలు జరగనున్నాయి. కాగా, విశ్రాంత ఐఏఎస్ జయప్రకాష్‌నారాయణ్‌కు సుబ్బారావు ఒకప్పటి గురువు.

భూభారతి దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలి

6

- బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో

రైతులకు డ్రోన్‌లపై పెరుగుతున్న ఆసక్తి

7

- సులువుగా పురుగుమందుల పిచికారీ
- పురుగు మందులతో నానో యూరియా కలిపి స్ప్రే



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్, పాల్గొన్న ఇతర అధికారులు

72 గంటల్లో
భారీ వర్ష సూచన

- అత్యవసరం అయితేనే ఇళ్ల నుంచి బయటకు రావాలి
- కలెక్టరేట్‌లో కంట్రోల్ రూం
- అధికారులు అప్రమత్తంగా ఉండాలి
- అత్యవసర పరిస్థితులు అయినందున సెలవులు రద్దు
- అధికారులు, సిబ్బంది అందరూ అందుబాటులో ఉండాలి
- కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

సుభాష్‌నగర్, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): రానున్న 72 గంటల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ చేసిన హెచ్చరికల నేపథ్యంలో అందరూ అప్రమత్తంగా ఉండాలని మంగళవారం కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. భారీ వర్ష సూచన నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులు, ఉన్నతాధికారులతో కలిసి కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు కూడా అత్యవసర పరిస్థితులు ఏర్పడితే కలెక్టరేట్ లోని కంట్రోల్ రూమ్ 08462-220183కి సమాచారం అందించేలా ఏర్పాట్లు చేశామన్నారు. రానున్న 72 గంటల పాటు అవసరం ఉంటేనే ఇళ్ల నుంచి బయటకు రావాలని సూచించారు. పరిస్థితులను బట్టి విద్యా సంస్థలకు సెలవులపై తగు నిర్ణయం తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ అధి కారులు, సిబ్బంది సెలవులు రద్దు చేశామన్నారు. లో లెవెల్ వంతెనలు, కాజ్ వేల మీదుగా వరద ప్రవాహం ఉన్న సమయాలలో రాకపోకలను నిషేధించాలని, చెరువులు, కాలువలు, నదులలో చేపల వేట, ఈత కోసం ఎవరూ వెళ్లకుండా కట్టడి చేయాలన్నారు. భారీ వర్షాలు, ఈదురు గాలులకు విద్యుత్ స్తంభాలు, వైర్లు

మిగతా 8వ పేజీలో...

నందిపేటలో కలెక్టర్ హల్‌చల్

8

- ఆకస్మిక తనిఖీలతో అధికారుల హడల్
- ఆయా శాఖల సిబ్బందితో సమీక్షా సమావేశాలు
- విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే వేటు తప్పదని హెచ్చరిక




తగ్గిన సైకిల్ సవారీ

- తగ్గుతున్న సైకిల్ వాడకం
- ఇంధన వాహనాల మోజులో యువత
- కనుమరుగవుతున్న సైకిల్ ట్రింగ్.. ట్రింగ్ మోత

బోధన్, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): రెండు దశాబ్దాలకు కిందట సైకిల్ ఉండడాన్ని గౌరవంగా భావించే వారు. ఏ పనికైన దానిపై వెళ్లడం సౌకర్యంగా ఉండేది. సకల జనుల వాహనం అది. ఉదయం కూరగాయలు, పాలు విక్రయించే వారి నుంచి కల్లుగీత కార్మికుల వరకు నిత్యవసరల్లో ఒకటిగా ఉండేది. ట్రింగ్.. ట్రింగ్ అనే శబ్దాలు గ్రామాలలో వినిపిస్తుండేవి. కాని రానురాను సైకిళ్ల స్థానంలో ద్విచక్ర వాహనాలు వచ్చి చేరాయి. కొద్దిపాటి దూరానికైన వాటినే వినియోగిస్తున్నారు. దీంతో సైకిల్ చక్రం తిరగడం తగ్గింది. ఆరోగ్యం, ఆనందం ఇచ్చే సైకిళ్లు ప్రస్తుతం కనుమరుగయ్యాయి. గుమ్మంలో ట్రింగ్.. ట్రింగ్ అనే శబ్దం విన్న ఇల్లాలు పాల వాడు వచ్చినట్లు ఉంది తీసుకో అమ్మ అంటూ కూతురికి చెప్పేది. మరోచోట ట్రింగ్‌ట్రింగ్ శబ్దం విని కూరగాయలు వారు

మిగతా 8వ పేజీలో...

పెద్ద సైకిళ్ల వ్యాపారం బాగా తగ్గింది..



: నర్సింహారావు, సైకిల్ స్టోర్ యజమాని

ప్రస్తుతం పెద్ద సైకిళ్ల కొనుగోళ్లు ఎవరు చేయడం లేదు. 12 సంవత్సరాల లోపు పిల్లల సైకిళ్లు మాత్రమే విక్రయాలు జరుగుతున్నాయి. 7వ తరగతి దాటిన పిల్లలు ద్విచక్ర వాహనాలు వాడుతున్నారు.



సైకిల్‌తో అనారోగ్య సమస్యలు దూరం..

: డాక్టర్ అబ్దుల్ రహీం

రోజూ సైకిల్ తొక్కితే అనారోగ్య సమస్యలు దూరమవుతాయి. సైకిల్ తొక్కడంతో శరీరంలోని ప్రతి అవయవం కదిలి చక్కడి వ్యాయామంగా ఉపయోగపడుతుంది. వాకింగ్ చేస్తే కలిగే శక్తికంటే సైకిల్ తొక్కడం మేలు చేస్తుంది.

భూభారతి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

● బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో



తహసీల్దార్ కార్యాలయంలో రికార్డులను పరిశీలిస్తున్న బోధన్ సబ్ కలెక్టర్

రెంజల్,ఆగస్టు12(ఆంధ్రజ్యోతి): రెవెన్యూ సదస్సులో వచ్చినటువంటి భూభారతి దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా త్వరితగతిన పరిష్కరించాలని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో అన్నారు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రెవెన్యూ సదస్సు ద్వారా వచ్చిన భూభారతి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించి ప్రజలకు న్యాయం చేయాలని అన్నారు. ప్రభుత్వం రెవెన్యూ సదస్సుల ద్వారా ప్రజల సమస్యలను పరిష్కరించేందుకే పెండింగ్‌లో ఉన్న భూభారతి దరఖాస్తులను పరిష్కరించేందుకు సదస్సు నిర్వహించిందన్నారు. భూభారతి సర్వేలలో ఇబ్బందులు ఉండడం వల్ల సమయం పడుతుందని ప్రజలు సహకరించాలని అన్నారు. వీలైనంత త్వరగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పూర్తి చేసే విధంగా అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటామని అన్నారు. అనంతరం సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించారు. భూభారతిలో వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూ,చించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అయేషా ఫాతిమా, ఆర్ఐ రాజు, జూనియర్ అసిస్టెంట్ గౌతం, సర్వేయర్ జాదవ్, రెవెన్యూ సిబ్బంది శంకర్, అభిషేక్, రజిని, ఫరీద్ తదితరులున్నారు.

ఈతమొక్కలను సంరక్షించుకొని ఉపాధిని పొందాలి



ఉప్లూర్‌శివారులో ఈత మొక్కలను నాటుతున్న ఎక్సైజ్ సీఐ,ఎస్సై

కమ్మర్‌పల్లి,ఆగస్టు12(ఆంధ్రజ్యోతి):ప్రతీఏట నాటుతున్న ఈత మొక్కలను గీతాకార్మికులు బాధ్యతగా సంరక్షించుకుంటు వాటి ద్వారా ఉపాధిని పొందాలని మోర్తాడ్ ఎక్సైజ్ సీఐ గుండప్ప అన్నారు వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఉప్లూర్ గ్రామశివారులోని ప్రభుత్వ భూముల్లో మోర్తాడ్‌ఎక్సైజ్ ఎస్సై మానస, గ్రామ గీతాకార్మికులతో కలిసి మొదటి విడతగా వెయ్యి ఈతమొక్కలను నాటారు.కాగాస్థలాఏనప్పి పరిశీలించిన అనంతరం రెండో విడతగా మరో వెయ్యి ఈతమొక్కలునాటే ఈకార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో మోర్తాడ్‌ఎక్సైజ్ సిబ్బంది,గ్రామగౌడ సంఘం సభ్యులు ఉట్నూర్ రవిగౌడ్, హన్మాండ్లుగౌడ్, సత్యాగౌడ్, సదాశివ్‌గౌడ్,మాసంమధుగౌడ్,ఈజీఎస్‌అసిస్టెంట్ ఫీల్డ్‌అసిస్టెంట్‌శివా,ఉపాధిహామీకూలీలు,గౌడకుల సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

క్రైం సమాచారం

కుంటలో దూకి మహిళను కాపాడిన పోలీసులు



ఎస్సైకి క్యాష్‌రివార్డు అందిస్తున్న ఎస్పీ

కామారెడ్డిటౌన్,ఆగస్టు 12(ఆంధ్రజ్యోతి): కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని రాజీవ్‌నగర్ కాలనీలో సమీపంలో కుంటలో దూకి ఆత్మహత్యయత్నంచేసిన మహిళను దేవునిపల్లి పోలీసులు రక్షించారు. కుటుంబకలహాల కారణంగా తీవ్ర మనోవేదనకు గురైన ఓ మహిళ కాలనీ సమీపంలోని కుంటలో దూకి ఆత్మహత్య యత్నానికి ప్రయత్నించింది. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు.వెంటనే అక్కడికి చేరుకున్న దేవునిపల్లి ఎస్ఐ-2 భువనేశ్వర్,కానిస్టేబుల్ బాలకృష్ణలు నీటిలో అపస్మారక స్థితిలో ఉన్న మహిళను బయటకు తీసిప్రాథమిక చికిత్సలో బాగంగా కడుపులోంచి నీటిని తీసి ఆమె కుటుంబసభ్యులకు అప్పగించారు. ఒక మహిళ ప్రాణాల ను కాపాడినఎస్సై,కానిస్టేబుల్‌లను ఎస్పీ అభినందించి క్యాష్ రివార్డు అందించారు.

డ్రంకెన్‌డ్రైవ్‌లో ఒకరికి జైలు

కామారెడ్డిటౌన్,ఆగస్టు 12(ఆంధ్రజ్యోతి): కామారెడ్డి పట్టణ పోలీసుస్టేషన్ పరిధిలో చేపట్టిన డ్రంక్ డ్రైవ్‌లో దొరికిన ఒకరికి రెండురోజుల జైలు శిక్ష, రూ.200 జరిమానా విధించినట్లు ఎస్‌హెచ్‌వో నరహరి తెలిపారు. క్యాసంపల్లి గ్రామానికి చెందిన నిఖిల్ మద్యం సేవించి వాహనాన్ని నడిపాడని అతనికిపరీక్షలు నిర్వహించగా మోతాదుకు మించి త్రాగి వాహనం నడిపాడనిగుర్తించి కోర్టులో ప్రవేశపెట్టామని తెలిపారు.దీంతో న్యాయమూర్తి చంద్రశేఖర్ ఆయనకు శిక్షను వేశారని తెలిపారు.

..ఒకరికి రెండురోజులు జైలు శిక్ష

భిక్కనూరు,ఆగస్టు 12(ఆంధ్రజ్యోతి):భిక్కనూరు పోలీసుస్టేషన్ పరిధిలో టోల్‌ప్లాజా సమీపంలో నిర్వహించిన డ్రంకెన్‌డ్రైవ్‌లో పట్టుబడిన మెదక్ జిల్లాచేగుంట మండలం ఇబ్రహీంపూర్ గ్రామానికి చెందిన చాకలి నరేందర్‌కు రెండు రోజుల జైలు శిక్ష విధించినట్లు కామారెడ్డి రెండో క్లాస్ జుడిషియల్ మెజిస్ట్రేట్ చంద్రశేఖర్ మంగళవారం విధించినట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు. ఎవరైనా మద్యం తాగి వాహనాలు నడిపిన, మైనర్లకు వాహనాలు ఇచ్చిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.

.. వ్యక్తికి రెండు రోజుల జైలుశిక్ష

నవీపేట,ఆగస్టు12(ఆంధ్రజ్యోతి): నవీపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్‌లో మండలంలోని మహంతంకు చెందిన కుర్మ రాజన్న పట్టుబడగా అతనిని మంగళవారం కోర్టులో హాజరుపర్చడం జరిగిందని ఎస్ఐ వినయ్ తెలిపారు. సంబంధిత వ్యక్తికి స్పెషల్ జ్యుడిషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ నూర్జహాన్ బేగం రెండు రోజుల జైలుశిక్ష విధించారని ఎస్ఐ పేర్కొన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని ఎస్ఐ పేర్కొన్నారు.

.. వ్యక్తికి నాలుగు రోజుల జైలు

ఏర్గట్ల,ఆగస్టు 12(ఆంధ్రజ్యోతి):మండలంలోని బట్టాపూర్ గ్రామానికి చెందిన సయ్యద్ సబ్బీర్ (34) మద్యం తాగి వాహనం నడిపి నందుకు గాను ఆర్మూర్ సెకండ్ క్లాస్ న్యాయాధికారి గట్టు గంగాధర్ సదరు వ్యక్తి సయ్యద్ సబ్బీర్‌కి మంగళవారం నాలుగు రోజుల సాధారణ జైలు శిక్షను విధించినట్లు ఏర్గట్ల ఎస్సై పడాల రాజేశ్వర్ తెలిపారు. ఈ సందర్భంగా మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

భవానిపేట్ మాజీ సర్పంచ్ మృతి

బోధన్,ఆగస్టు12(ఆంధ్రజ్యోతి): బోధన్ మండలం భవానిపేట్ మాజీ సర్పంచ్ పల్లెంపాటి కృష్ణకాంత్ మంగళవారం మృతి చెందారు. ఆయన మృతి తీరని లోటని టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్ అన్నారు. నిత్యం ప్రజలతో అందుబాటులో ఉండి సర్పంచ్ పదవీకాలంలో గ్రామానికి ఏనలేని సేవలు అందించారని కొనియాడారు. ఆయన మృతి పట్ల కాంగ్రెస్ పార్టీ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తుందన్నారు.

న్యాయవాదులు వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

● అవగాహన సదస్సులో జిల్లా న్యాయాధికారి జీవీఎన్ భారత లక్ష్మీ



మాట్లాడుతున్న జిల్లా న్యాయాధికారి భరతలక్ష్మీ

నిజామాబాద్ లీగల్, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి):జిల్లా న్యాయసేవ అధికార సంస్థ ప్యానల్ న్యాయవాదులు, న్యాయవాదుల వృత్తి నైపుణ్యం పెంపొందించుకోవడానికి సీనియర్ న్యాయవాదుల ప్రసంగాలు, ఆలోచన ధారఉపయోగపడతాయని జిల్లా ప్రధాన న్యాయాధికారి ,న్యాయసేవ సంస్థ ఛైర్‌పర్సన్ జీవీఎన్ భారతలక్ష్మీ తెలిపారు. సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ప్రాంగణంలోని న్యాయసేవా సదన్‌లో నిర్వహించిన చట్టాలపై మూడురోజుల అవగాహన కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించి ప్రసంగించారు. కొత్త,పాతచట్టాలు ప్రజలదరికి చేరే విధంగా పారా లీగల్ వాలంటీర్లు కృషిచేయాలని కోరారు. న్యాయవా దుల వృత్తి జీవనంలో చట్టాల అధ్యయనమే కీలకమని, కోర్టులు వెలువరించే తీరులో చట్టాల అన్వయం ఎలా ఉంటుందనేది చదివి విజ్ఞాన వంతులు కావాలని ఆమె ఆశించారు. అనంతరం సీనియర్ న్యాయవాది జీవికృపాకర్‌రెడ్డి ప్రసంగిస్తూ ఒకక్రిమినల్ కేసులో ప్రతీ అంశాలను చదవాలని అన్నారు.నేరం జరిగిన వెంటనే నమోదు అయిన ప్రాథమిక సమాచార నివేదికలోని వివరాలు, ఫిర్యాదుదారుల స్టేట్‌మెంట్,ప్రత్యక్ష సాక్షులవాఙ్మూలాలు, నేరస్థల పంచానామా, ముద్దాయిల నేర అంగీకారం క్షుణంగా చదవాలని సూచించారు. నేర విచారణ జరిపిన అనంతరం పోలీసు అధికారులు కోర్టుకు సమర్పించే అభియోగ పత్రంలోని అంశాలు ప్రతి విషయం, ప్రతి పదం న్యాయవాదుల వృత్తికి ప్రమాణికమేనని తెలిపారు. క్రిమినల్ కేసులలో ప్రాథమిక అంశాలు కీలకమనే విషయాలు మరువొద్దని అన్నారు.క్రిమినల్ కేసులలో ఉన్న అక్షరాలను వంట బట్టిచ్చుకుని న్యాయవాదుల వృత్తి ప్రస్థానం కొనసాగించుకోవాలని జీవికృపాకర్‌రెడ్డి కోరారు. కేసులోని పదాల అణువులను కోర్టుల విచారణ సమయంలో మదిలో నిలుపుకుని క్రాస్ ఎగ్జామ్ చేయాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుడు మంథని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఒకమంచి కార్యక్రమానికి శ్రీకారంచుట్టిన న్యాయసేవ సంస్థ మరిన్ని భవిష్యత్ కార్యక్రమాలు రూపొందించాలని ఆశించారు. జాతీయ న్యాయసేవ ప్రాధికార సంస్థ నాల్సా లక్ష్యం మేరకు న్యాయ విజ్ఞాన సదస్సులు, సెమినార్లు నిర్వహిస్తున్నామని జిల్లా న్యాయసేవఅధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ న్యాయాధికారి ఉదయ్ భాస్కర్‌రావు తెలిపారు.కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ రాజ్ కుమార్ సుబేదార్, బార్ ఉపాధ్యక్షుడు దిలీప్, న్యాయవాదులు పాల్గొన్నారు

తెలంగాణలో టీడీపీ బలోపేతంపై ప్రత్యేక దృష్టి సారించాలి

● ఏపీ సీఎంతో మాజీ ఉమ్మడి రాష్ట్రాల హస్త కళల చైర్మన్ అమర్‌నాథ్ బాబు



మాట్లాడుతున్న అమర్‌నాథ్‌బాబు

బోధన్,ఆగస్టు12(ఆంధ్రజ్యోతి): తెలంగాణలో టీడీపీ పార్టీ బలోపేతంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడితో మాజీ హస్త కళల చైర్మన్, పెంటాఖుర్దు సొసైటీ చైర్మన్ అమర్‌నాథ్ బాబు పేర్కొన్నారు. మంగళవారం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని అమరావతి సెక్రెటేరియట్‌లో బోధన్ మండలం పెంటాఖుర్దు సహకార సంఘం సొసైటీ ఛైర్మన్, మాజీ ఉమ్మడి రాష్ట్రాల హస్త కళల చైర్మన్ అమర్‌నాథ్ బాబు కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాజకీయ అంశాలపై చర్చించారని ఆయన తెలిపారు. తెలంగాణలో టీడీపీ పార్టీకి అనుకూల పరిస్థితులు ఉన్నాయని తెలంగాణలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి రాష్ట్రస్థాయి కమిటీలు వేయాలని రాజకీయ అంశాలపై చర్చించినట్లు ఆయన తెలిపారు. ఇద్దరి మధ్య తెలంగాణలోని రాజకీయ అంశాలపై చర్చ జరిగిందని తెలుగుదేశం పార్టీకి తెలంగాణలో పూర్తి స్థాయిలో అనుకూల పరిస్థితులు ఉన్నాయని, తెలంగాణలో రాష్ట్రస్థాయి కమిటీలు ఏర్పాటు చేస్తే పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఈ సందర్భంగా ఆయన మాట్లాడినట్లు అమర్‌నాథ్ బాబు వివరించారు.

బహుళ జాతీ కంపెనీలు భారతదేశాన్ని వీడాలి

మాక్లూర్, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): భారత దేశ ఆర్థిక సంపదను దోపిడి చేస్తు వ్యవసాయ రంగాన్ని పట్టి పీడిస్తున్న బహుళ జాతీ సంస్థలు భారత దేశాన్ని వీడాలని కిసాన్ సంయుక్త మోర్చ ఎస్‌కేఎం జిల్లా కన్వీనర్ దేశెట్టి సాయిరెడ్డి అన్నారు. బుధవారం జరిగే నిరసన ప్రదర్శనలో రైతులు అధికంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

దివ్యాంగుడిపై దాడికి నిరసనగా ధర్నా

కోటగిరి,ఆగస్టు12(ఆంధ్రజ్యోతి): కోటగిరి మండల కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద ఎమ్మార్పీఎస్, వీహెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో దివ్యాంగుడిపై దాడిని నిరసిస్తూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి పోచీరాం మాట్లాడుతూ జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వికలాంగుడిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో వీహెచ్‌పీఎస్ నాయకులు గొల్ల శ్రీనివాస్ యాదవ్, శివకుమార్, సాయిలు, రాజు, గోపి, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

కోటగిరి,ఆగస్టు12(ఆంధ్రజ్యోతి): కోటగిరి మండల కేంద్రంలోని వినాయక్‌నగర్ కాలనీలో సకట విమోచన గణపతి ఆలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకుని ప్రముఖ వేద పండితులు రాజు మహరాజ్ ఆధ్వర్యంలో యజ్ఞం, హోమం, ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, విండో అధ్యక్షులు కూచి సిద్ధు, హన్మాండ్లు, అనంత్, అబ్బయ్య, గంగారాం, కోల అశ్విన్‌సెట్ తదితరులు పాల్గొన్నారు.

గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి



మాట్లాడుతున్న సీఐ వినోద్

జక్రాన్‌పల్లి/ఏర్గట్ల, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): రాను న్న గణేష్ ఉత్సవాలను గణేష్ మండపాల సభ్యులు,భక్తులు, ప్రజలుశాంతియుతంగా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని డిచ్‌పల్లి సీఐ వినోద్,ఏర్గట్ల ఎస్సై పడాల రాజే శ్వర్ ఓ ప్రకటనలో తెలిపారు.మంగళవారం జక్రాన్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో శాంతి కమిటిని నిర్వహించారు.అనంతరం జరిగిన సమావేశం లో సీఐ మాట్లాడుతూ గ్రామాల్లో ఈ నెల 27న వినాయక చవితి పండుగ సందర్భంగామండ పాల్లోగణేష్‌ను ప్రతిష్టాపించే మండపాల సభ్యులు పోలీ స్ స్టేషన్‌లో మండపాల వివరాలను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. డీజేలకు అనుమతి లేదన్నారు.మండపాల వద్ద డీజేలుపెడితే చర్య లు తీసుకుంటామన్నారు.ఈసమావేశంలోతహ సీల్దార్ కిరణ్మయి, ఎంపీడీవో సతీష్‌కుమార్, ఎస్సై ఎండి మాలిక్ రహ్మన్, వివిధ గ్రామాల గణేష్ మండ పాల సభ్యులు, శాంతి కమిటి సభ్యులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులైన వృద్ధ మహిళలు, దివ్యాంగులు, కిషోర బాలికలను సంఘాలలో చేర్పించాలి

నవీపేట,ఆగస్టు12(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరా మహిళ శక్తి కార్యక్రమంలో భాగంగా అర్హులైన మహిళలతో పాటు వృద్ధ మహిళలు, దివ్యాంగులు, కిషోర బాలికలను స్వయం సహాయక సంఘాలలో చేర్పించాలని ఐకేపీడీపీఎం నీలిమా కోరారు. మంగళవారం మండల ఐకేపీ కార్యాలయంలో జరిగిన మహిళ సంఘాల సభ్యుల సమావేశంలో ఆమె మాట్లాడారు. సంబంధిత సభ్యులతో సంఘాలుగా ఏర్పాటు చేయడానికి ఈ నెల 12నుంచి 30వ తేది వరకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం మహేష్ కుమార్, మండల మహిళ సమాఖ్య అధ్యక్షురాలు జ్యోతి, ఉషారాణి, ఐకేపీ సీసీలు, వీవోఏలు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

హత్యకేసులో ఒకరికి జీవితఖైదు

నిజామాబాద్ లీగల్, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి):గుడి పూజారిని హత్య చేసిన దు బ్బాక లక్ష్మణ్‌కు జీవిత కారాగార శిక్ష విధిస్తూ జిల్లా రెండో అదనపు సెషన్స్ న్యాయాధికారి శ్రీనివాస్ మంగళవారం తీర్పు వెలువరించారు. పిపి బంటు వసంత్ తెలిపిన వివరాల మేరకు జిల్లాలోని సారంగాపూర్ గ్రామానికి చెందిన దుబ్బాక లక్ష్మణ్, ఆర్మూర్ పట్టణంలోని పెర్కిట్ గ్రామ నివాసుడైన నర్రా ఎల్లయ్య స్నేహితులు. గతంలో వీరు పలు దొంగతనాలు చేసి జైలు జీవితం గడిపారు. ఇద్దరికి జైలులోనే పరిచయం కలిగి స్నేహంగా మారింది. జైలు నుంచి బెయిలుపై విడులైన అనంతరం వీరి తీరు మార్చుకోకుండా ఎప్పటి లాగే దొంగతనాలు, మర్డర్లకు అలవాటు పడ్డారు. 30 ఏప్రిల్, 2017న లక్ష్మణ్ మరియు నర్రాఎల్లయ్య ఆటోలో ఇద్దరు కలిసి దొంగతనాలు చేయ డానికి బయలుదేరారు. అర్ధరాత్రి చిన్నపూర్ అటవీ ప్రాంతానికి చేరుకున్న వీరు అక్కడ నిర్మాణంలో ఉన్న శ్రీరామ దేవాలయం దగ్గర గుడి పూజారి మేర నారాయణ గిరి స్వామి తన గుడి సెలో నిద్రపోతున్న సమయంలో లక్ష్మణ్ పెద్ద బండరాయితో అతని తలపై బలంగా వేయగా ఎల్లయ్య కట్టెతో కొట్టి తీవ్రంగా గాయపరచాడు. ఇద్దరి నేర చర్యలకు గాయల పాలైన పూజారి అక్కడే మృతి చెందాడనే నేరారోపణలు కోర్టు నేర న్యాయ విచారణలో నిరూపితం అయినట్లు నిర్ధారిస్తూ ప్రధాన ముద్దాయి లక్ష్మణ్‌కు హత్య కేసులో జీవితఖైదు,పూజారి డబ్బులు,సెల్‌ఫోన్ దొంగ లించినందుకు గాను మూడు సంవత్సరాల కఠిన జైలుశిక్ష విధించారు.కేసుకోర్టు విచారణలో ఉండగా రెండో ముద్దాయి ఎల్లయ్య మరణించినందున తనపై కేసును తొలగించారు.

ఆకట్టుకున్న కవ్వాలి

బోధన్,ఆగస్టు12(ఆంధ్రజ్యోతి): జలాల్ బుకారి దర్గా ఉర్సు ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన రైస్ అనీస్ సాబ్రి కవ్వాలి అందరిని ఆకట్టుకుంది. ఈ సందర్భంగా కవ్వాలి కళాకారుడు రైస్ అనీస్ సాబ్రి కవ్వాలి చూడడానికి ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. రాత్రి 11గంటలకు ప్రారంభమైన కవ్వాలి తెల్లవారుజాము వరకు కొనసాగింది. సీపీ సాయి చైతన్య భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.ఆయన వెంట బోధన్ ఏసీపీ శ్రీనివాస్, సీఐలు వెంకట నారాయణ, విజయ్ బాబు, ఉర్సు ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న డబ్బుల రికవరీ

కోటగిరి,ఆగస్టు12(ఆంధ్రజ్యోతి): సైబర్ క్రైమ్‌లో పోగొట్టుకున్న డబ్బులను రికవరీ చేసినట్లు కోటగిరి ఎస్సై సునీల్ తెలిపారు. మండలంలోని సుద్దులం తండా గ్రామానికి చెందిన యోగేష్ అనే వ్యక్తి ఈ ఏడాది మార్చి 12వ తేదీన తన సెల్‌ఫోన్‌లో అనుమానాస్పద లింక్ మెసెజ్‌ను ఓపెన్ చేశాడు. లింక్‌ను ఓపెన్ చేయడంతో అతని బ్యాంక్ అకౌంట్ నుంచి డబ్బులు ఇతర ఖాతాలకు ట్రాన్స్‌ఫర్ అయ్యాయి. ఈ విషయమై యోగేష్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా సైబర్ క్రైమ్ పోర్టల్ ద్వారా అతని డబ్బులు రూ.2,112లను రికవరీ చేయించినట్లు ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ అనుమానాస్పద లింక్‌లు ఓపెన్ చేయవద్దని, కొత్త నెంబర్ నుంచివచ్చే అనుమానాస్పద అప్లికేషన్‌లను ఇన్‌స్టాల్ చేసుకోవద్దని సూచించారు. డబ్బులు పోగొట్టుకున్నట్లయితే వెంటనే 1930కి కాల్ చేయడం లేదా సైబర్ క్రైమ్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని ఎస్సై సూచించారు.

నవీపేటలో ఏటీఎం చోరీకి విఫలయత్నం

● నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు



చోరీ యత్నానికి గురైన ఏటీఎం

నవీపేట,ఆగస్టు12(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని రాంపూర్ రోడ్డులో ఉన్న ఎస్‌బీఐ ఏటీఎం కేంద్రంలో సోమవారం అర్ధరాత్రి చోరీకి విఫలయత్నం జరిగింది. ఎస్ఐ వినయ్, స్థానికులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. రెంజల్ మండలం కూనేపల్లికి చెందిన సుద్దపల్లి నరేష్ అనే నిందితుడు అర్ధరాత్రి దాటిన తర్వాత రాంపూర్ రోడ్డులో ఉన్న ఎస్‌బీఐ ఏటీఎం కేంద్రంలోకి చొరబడ్డాడు. ఏటీఎం మిషన్ కింది భాగాన్ని స్క్రూ డ్రైవర్‌తో తొలగించడానికి ప్రయత్నం చేయగా అది స్వల్పంగా ధ్వంసమైంది. ఈ సమయంలో ఏటీఎంలో ఉన్న నగదు భద్రంగా ఉందని అధికారులు పేర్కొన్నారు. ఏటీఎం చోరీ యత్నం జరిగే సమయంలో ముంబాయిలో బ్యాంకు కేంద్ర కార్యాలయంలో అలారం మోగడంతో వారు పోలీస్ కంట్రోల్ రూమ్‌కు ఫోన్ చేసి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న నవీపేట పెట్రోలింగ్ సిబ్బంది ఏటీఎంలో ఉన్న నిందితుడికి అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ విషయంపై విచారణ జరుగుతుందని ఎస్ఐ పేర్కొన్నారు. రాంపూర్‌లో రోడ్డులో ఉన్న ఎస్‌బీఐ ఏటీఎం కేంద్రంలో చోరీ యత్నం జరగడం ఇది రెండవ సారి. గతంలో ఒకసారి ఇటువంటి ప్రయత్నం జరిగిందని పోలీసులు పేర్కొన్నారు.

రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన

నవీపేట,ఆగస్టు12(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో మంగళవారం రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, మహిళలరక్షణ కోసం షీటీమ్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

6.5 కేజీల ఎండు గంజాయి స్వాధీనం

● ఒకరి అరెస్టు

సుభాష్‌నగర్, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి):మహారాష్ట్ర రాష్ట్రంలోని భోకర్ తాలూకా నుంచి జిల్లాకు ఎండు గంజాయిని సరఫరా చేస్తున్న షేర్ మిరాజ్‌ను ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ పోలీసులు అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి 6.5 కిలోల ఎండుగంజాయి, బైక్, సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ వెంకటేశ్ తెలిపారు. మంగళవారం ఉదయం సుమారు 10గంటల ప్రాంతంలో ఖిల్లారోడ్‌లో తనిఖీలు నిర్వహించగా అనుమానం వచ్చి తనిఖీలు నిర్వహించగా షేక్ మిరాజ్ వద్ద 6.5 కిలోల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. షేక్ మిరాజ్ మహారాష్ట్రలోని భోకర్‌కు చెందిన ఫారూఖ్ ఖురేషి నుంచి నిజామాబాద్ నగరంలోకి తెచ్చి అమ్మకాలు చేస్తున్నట్లు తెలిపారు. ఫారుఖ్ ఖురేషి పరారీలో ఉన్నట్లు సీఐవెంకటేశ్ తెలిపారు.ఈతనిఖీల్లో ఎస్సైనర్సింహచారి, రాము,సిబ్బంది నారాయణరెడ్డి, విష్ణు, భూమన్న, అవినాష్, భోజన్న, ఉత్తమ్, శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

ఏర్గట్ల మండల గౌడ సంఘం నూతన కమిటీ ఎన్నిక

ఏర్గట్ల, ఆగస్టు 12(ఆంధ్రజ్యోతి): జిల్లా గౌడ యువసేన ఆధ్వర్యంలోమంగళవారం గౌడసంఘం నూతన మం డల కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా పులి శ్రీకాంత్‌గౌడ్, ఉపాధ్యక్షుడిగా రంజిత్‌గౌడ్, ఎంగిలి పవన్ గౌడ్, ప్రధానకార్యదర్శిగా సంపత్ గౌడ్, సంయుక్త కార్య దర్శిగా లింగాల సత్య నారాయణ గౌడ్, కార్యనిర్వహణ కార్యదర్శిగా పాకాల స్నేహిత్ గౌడ్, అధికార ప్రతినిధిగా వేముల శంకర్ గౌడ్‌లను ఎన్నిక కాగా సలహాదారులుగా కోల రమేష్ గౌడ్, లింగా ప్రభాకర్ గౌడ్, ఖైరి దయానంద్ గౌడ్, మోత్కూరి కిషన్‌గౌడ్, తుపాకుల నారాయణ గౌడ్, హరీష్ గౌడ్‌లను ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గౌడ సంఘాల సభ్యుల సమస్యల పరిష్కారం అభివృద్ధికోసం కృషి చేస్తామని తెలిపారు.

కుటుంబ ప్రయోజన పథకానికి దరఖాస్తులు

కోటగిరి,ఆగస్టు12(ఆంధ్రజ్యోతి): కోటగిరి, పోతంగల్ మండలాల్లో అర్హులైన నిరుపేద కుటుంబాలు జాతీయ కుటుంబ ప్రయోజన పథకానికి దరఖాస్తు చేసుకోవాలని జిల్లా వెటర్నరీ, మండల ప్రత్యేక అధికారి రోహిత్‌రెడ్డి సూచించారు. కోటగిరి మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబాన్ని పోషించే ప్రధాన సంపాదకుడు చనిపోతే బాధిత కుటుంబానికి ఈ పథకం కింద రూ.20వేల ఆర్థిక సహాయం అందుతుందన్నారు. అర్హులైన వారు మీసేవాలో దరఖాస్తు చేసుకుని దరఖాస్తు పత్రాలను మండల తహసీల్దార్ కార్యాలయాల్లో అందజేయాలని సూచించారు. నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్స్ పథకం కింద 18 నుంచి 60ఏళ్ల మధ్య వారై ఉండి కుటుంబాన్ని పోషిస్తున్న వారు మరణిస్తే ఈ ఆర్థిక సహాయం అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కోటగిరి మండల ప్రత్యేక అధికారి అలీం హైమద్, ఎంపీడీవోలు శ్రీనివాస్‌రెడ్డి, చందర్, తహసీల్దార్ గంగాధర్ తదితరులున్నారు.

పేకాట కేంద్రంపై పోలీసుల దాడి

పెద్దకొడపగల్,ఆగస్టు 12(ఆంధ్రజ్యోతి):మండలంలోని వడ్లం గ్రామ శివారులో పేకాట కేంద్రంపై దాడి చేసి 10 మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై అరుణ్‌కుమార్ తెలిపారు.గ్రామశివారులో పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు కేంద్రంపై దాడి చేసి 10మందిపై కేసు నమోదు చేయడంతో పాటు రూ.14430 స్వాధీనం చేసుకున్నామన్నారు.దీంతో పాటుగానే 1 కారు, 9 ఫోన్లు, 5 మోటార్ సైకిళ్లను సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. మండలంలో ఎవరూ పేకాట ఆడిన ఉపేక్షించేది లేదని, వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. పేకాట వ్యవసనంలో అనేక కుటుంబాలు ఆర్థికంగా నష్టపోతున్నాయని, పేకాటను ఉపేక్షించేదిలేదన్నారు. ఇంక గ్రామాలలో ఎవరైనా పేకాట ఆడుతున్నట్లు తెలిస్తే అటువంటి వారి గురించి తమకు 87126 86179 నెంబర్‌కు సమాచారం అందిస్తే వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని అరెస్టు చేయడం సరికాదు

● బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీనివాస్

బోధన్,ఆగస్టు12(ఆంధ్రజ్యోతి): బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావును అరెస్టు చేయడం సరికాదని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడ్లూరి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం ఆయన బోధన్‌లో మాట్లాడుతూ బంజారాహిల్స్ పెద్దమ్మ గుడిలో కుంకుమార్చన పూజలో పాల్గొనడానికి వెళ్తున్న రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు రాంచందర్‌రావును పోలీసులు హౌజ్ అరెస్ట్ చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బంజారాహిల్స్ గుడిని కూల్చడమే కాకుండా పూజలను అడ్డుకోవడం హేయమైన చర్య అన్నారు.ఇకనైన హిందువులకు ప్రభుత్వం బేషరత్తుగా క్షమాపణ చెప్పాలన్నారు. లేనియెడల బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

వర్ని, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): వర్ని మండలం జాకోర గ్రామంలో బుధవారం గుడ్ల సైదయ్య అకాల మరణం చెందారు విషయం తెలుసుకున్న బాన్సువాడ నియోజక వర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి ఏనుగు రవీందర్‌రెడ్డి జాకోర గ్రామానికి చేరుకుని మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. సైదయ్యా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.విండో చైర్మన్ దశరథ్ తమవంతు సహకారంగా రూ. ఐదు వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో విష్ణువర్ధన్‌గౌడ్, దత్తుగౌడ్, కిరణ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

నవీపేట,ఆగస్టు12(ఆంధ్రజ్యోతి): మండలంలోని కోస్లీలో మంగళవారం బాధిత కుటుంబానికి మీకోసం మేము సేవా సంస్థ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. గ్రామానికి చెందిన గుంజల పోసాని అనే మహిళ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబ సభ్యులకు సంస్థ సభ్యులకు 8వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో భీమర్తి మోహన్, సుంకరి మహిపాల్, నరేందర్ తదితరులున్నారు.

రైతులు తమ పంట పొలాలకు సరిపడా ఎరువుల వాడాలి



ఎరువుల దుకాణం తనిఖీ చేస్తున్న జిల్లా వ్యవసాయాధికారి

ముప్కాల్,ఆగస్టు12(ఆంధ్రజ్యోతి):రైతులు ఆనకాలం పంటలో అధికఎరువులు వాడడం వల్ల భూసారం తగ్గుతుందని తమ పంట పొలాలకు సరిపడే ఎరువులు తక్కువ మోతాదులో వాడాలని జిల్లా వ్యవసా యాధి కారి మేకల గోవింద్ మంగళవారం సూచించా రు. ముప్కాల్ మండలంలోని వేంపల్లి, రెంజర్ల సొసైటీ పరిధిలోని గోదాంలను ఆయన తనికి చేశారు. అదే విధంగా ఎరువుల వ్యాపారులను రైతులకు సరిపడా ఈపాక్ మిషన్ ద్వారానే ఎరువులను విక్రయించాలని సూచించారు. అనంతరం రెంజర్ల రైతు వేదికలో రైతుబీమా దరఖాస్తులను పరిశీలించారు. ప్రతీ ఒక్క రైతుకు రైతుబీమా అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి సాయికృష్ణ, ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు.

జాతీయ కుటుంబ సంక్షేమ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

● ఎంపీడీవో శంకర్

ఎడపల్లి, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): కటుంబ పెద్ద, కుటుంబంలో ఆర్థిక సంపాదకుడు మరణించినట్లైతే ఆ కటుంబానికి ప్రభుత్వం ద్వారా 20వేల ఆర్థిక సాయం అందజేయడం జరుగుతుందని ఎంపీడీఓ శంకర్ అన్నారు. దరఖాస్తు చేసుకున్న పత్రాలను సంబంధిత తహసీల్దార్ కార్యాలంలో అందించి ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగ పరుచుకోవాలని ఎంపీడీఓ కోరారు.

మంజూరీ పత్రాల అందజేత



విధుల మంజూరీ పత్రాన్ని ఎంఈవోకు అందజేస్తున్న నాయకులు

కమ్మర్‌పల్లి,ఆగస్టు 12(ఆంధ్రజ్యోతి): మండలంలోని చౌట్‌పల్లి ఉన్నత పాఠశాల, మండలపరిషత్ ప్రామికోన్నత బాలికల పాఠశాల్లో విద్యార్థులు సౌకర్యార్థం మరుగుదొడ్ల నిర్మాణల నిమిత్తం బీజేపీ రాష్ట్రకార్యవర్గ సభ్యులు మల్లికార్జున్‌రెడ్డి ప్రత్యేక చొరవతో నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ ఎంపీల్యాడ్ నుంచి ఒక్కో పాఠశాలకు రూ.రెండు లక్షల చొప్పున రూ.4 లక్షల మంజూరి ఇచ్చినట్లు మండల పార్టీ అధ్యక్షుడు బద్దం రమేష్‌రెడ్డి తెలిపారు.ఈ మేరకు మంగళవారం ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు మంజూరు పత్రాలను అందజేశారు. ఈకార్యక్రమంలో మండల విద్యాధికారి ఆంధ్రయ్య, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు కమిటీల సభ్యులు బీజేపీ మండల నాయకులు సున్నం మోహన్, కొత్తపల్లి గణేష్, దేవేందర్, కుంట రమేష్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు సతీష్, శక్తి కేంద్ర ఇన్‌చార్జి మహేష్ పాల్గొన్నారు.


తాళ్లరాంపూర్‌లో వీడీసీ రద్దు



మాట్లాడుతున్న ఎస్సై రాజేశ్వర్

ఏర్గట్ల, ఆగస్టు 12(ఆంధ్రజ్యోతి): మండలంలోని తాళ్ళరాంపూర్ గ్రామంలో విడీసి రద్దు చేస్తున్నట్లు గ్రామస్తులు మంగళవారం ఏర్గట్ల ఎస్సై పడాల రాజేశ్వర్ ఎదుట తెలిపారు. తాళ్ళరాంపూర్ సొసైటీ ఫంక్షన్ హాల్‌లో గ్రామస్థులంతా ఏకమై ఏర్పాటు చేసుకున్న సమావేశంలో గత కొంత కాలంగా గౌడ సంఘానికి గ్రామాభివృద్ధి కమిటీకి జరుగుతున్న వివాదాల దృష్ట్యా జిల్లా న్యాయ సేవా సంస్థ సూచనల మేరకు గ్రామాభివృద్ధి కమిటీ గ్రామస్థులు పోలీసుల సమక్షంలో గ్రామ కమిటీ రద్దు చేసుకున్నట్లు తెలిపారు.

కార్మికులకు 26 రోజులు పనిదినం కల్పించాలి



ధర్నా నిర్వహిస్తున్న బీడీ కార్మికులు

ముప్కాల్,ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): కిసాన్ నగర్‌లోని శివాజీ బీడీ కంపనిలోని పని చేస్తున్న బీడీ కార్మికులకు 26 రోజులు పని దినం కల్పించాలంటు మంగళవారం వినతి పత్రం అందజేశారు. బాల్కొండ మండలంలోని కిసాన్‌నగర్‌లో ప్రగతి శీల బీడీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి శివాజీ కంపెనీలో వినతి పత్రం అందజేశారు. గత కొన్నిరోజులుగా 9నుంచి 10రోజులు మాత్రమే పనిదినాలు కల్పిస్తున్నారని దీని ద్వారా కార్మికుల జీవనభృతి ఇబ్బందిగా మా రుతుందని, కనీసం 26 రోజులు పని దినం కల్పించాలని వేడుకున్నారు. ఈ కార్యక్ర మం లో బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ముత్తెన్న,ఏరియా నాయకులు నాజీర్, నిమ్మల నిఖిల్, కృష్ణవేణి, లావణ్య, పాల్గొన్నారు.



సింగూరు ప్రాజెక్టులో 21.799 టీఎంసీలకు చేరిన నీటి నిల్వలు

సింగూరు, నిజాంసాగర్‌లోకి భారీగా వరద

» ప్రాజెక్టుల్లో పెరుగుతున్న నీటి సామర్థ్యం
» సింగూరుకు 4,058, నిజాంసాగర్‌కు 5184 క్యూసెక్కుల వరద రాక

నిజాంసాగర్, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): ఎగువ ప్రాంతాల నుంచి నిజాంసాగర్, సింగూరు ప్రాజెక్టుల్లోకి భారీగా వరద వచ్చి చేరుతోంది. సింగూరు, నిజాంసాగర్ ప్రాజెక్టులో నీటి నిల్వలు క్రమంగా పెరుగుతున్నాయి. సింగూరు ప్రాంతాల నుంచి 4058 క్యూసెక్కుల వరద నీరు వస్తోంది. దీంతో ప్రాజెక్టులో 29.917 టీఎంసీలకు గాను 21.799 టీఎంసీలకు చేరుకుంది. నిజాంసాగర్ ప్రాజెక్టులోకి ఎగువ ప్రాంతాల నుంచి 5184 వరద నీరు వస్తోంది. నిజాంసాగర్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ అయిన సింగూరు ప్రాజెక్టు నిజాంసాగర్ ప్రాజెక్టులోనికి వరద రావడంతో రైతుల్లో ఆశలు చిగురిస్తున్నాయి.

డ్రోన్‌లపై పెరుగుతున్న ఆసక్తి

» సులువుగా పురుగుల మందు పిచికారీ
» కూలీల కొరతను అధిగమిస్తున్నరైతులు
» తక్కువ సమయంలో ఎక్కువ స్ప్రే చేస్తున్నడ్రోన్లు

డొంకేశ్వర్, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో రైతులు పాత పద్ధతులను పాటిస్తూనే వ్యవసాయంలో కొత్తగా వచ్చిన పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటున్నారు. ప్రస్తుతకాలంలో యంత్రాల వినియోగం పెరిగింది. రైతులు సాగుచేస్తున్న పంటలకు చీడపీడల నివారణ కోసం మందులను పిచికారీ చేయడం కోసం డ్రోన్‌లను వినియోగించేందుకు ఆసక్తి చూపుతున్నారు. డొంకేశ్వర్ మండలంతోపాటు పలు గ్రామాల్లో రైతులు వరి, మక్క, సోయా పంటలకు డ్రోన్‌ల ద్వారా మందులు పిచికారీ చేయడం వల్ల మంచి ఫలితాలు రావడంతో రైతులంతా డ్రోన్‌ల వైపు మొగ్గుచూపుతున్నారు.



డ్రోన్ స్ప్రేలో మందు నింపుతున్న రైతు

కానరాని హ్యాండ్ పంపులు

గతంలో రైతులు సాగు చేసిన పంటలపై పురుగు మందులు పిచికారీ చేయాలంటే హ్యాండ్ పంపులను వాడేవారు. కాలానుగునంగా ప్రస్తుతం చార్జింగ్ పంపులు, పెట్రోల్‌పంపులు, బ్యాటరీ స్ప్రేయర్‌లను వినియోగిస్తున్నారు. వీటితో మందులు పిచికారీ చేయాలంటే కనీసం ముగ్గురు కూలీలు తప్పనిసరి ఉంటుంది. ప్రస్తుతం గ్రామాల్లో కూలీల కొరత అధికంగా ఉండడంతో పంటలు సాగుచేస్తున్న రైతులు సరైనా సమయానికి మందులు పిచికారీ చేయకపోతే పంటలకు చీడ, పీడలు పెరిగిపోయి పిచికారీ చేయకపోతే నష్టపోవాల్సి వస్తుందనే ఉద్దేశ్యంతో కూలీల కొరతను అధికమించడానికి ప్రస్తుతం డొంకేశ్వర్ మండలంలోని రైతులు డ్రోన్‌లతో పురుగు మందులను స్ప్రే చేయడం ఈజీగా అవుతుందని అంటున్నారు. గత నాలుగేళ్లుగా గ్రామాల్లో రైతులు నెమ్మదిగా ఉపయోగించడం మొదలుపెట్టారు. క్రమంగా కొందరు రైతులు నేరుగా డ్రోన్ స్ప్రేయర్‌ను సొంతంగా కొనుకున్నారు. ఇఫ్కో కంపెనీవారు నానో యూరియా బాటిల్ వాడుతూ రైతులు తెచ్చిన పురుగు మందులను నానో యూనియాను కలిపి తక్కువ ధరకే పంటలకు పిచికారీ చేస్తున్నారు. దీన్ని ఉపయోగించడం ద్వారా ఖర్చు తగ్గడంతోపాటు సమయం తక్కువ అవుతుందని రైతులు చెప్తున్నారు.

డ్రోన్‌తో తక్కువ సమయంలో ఎక్కువ పిచికారీ

డ్రోన్ స్ప్రేయర్ ఉపయోగించడంతో తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణంలో పంటలపై పురుగు మందులు పిచికారీ చేయడానికి ఎంతగానో ఉపయోగపడుతోంది. డ్రోన్ స్ప్రేయర్‌కు కెమెరా అమర్చి ఉండి బ్యాటరీతో నడుస్తుంది. రిమోట్ కంట్రోల్ ఆదారంగా దీనిని ఉపయోగిస్తూ కేవలం 10 నిమిషాల్లో ఎకరాం పంటపై పురుగుమందు పిచికారీ చేయవచ్చు. పది లీటర్ ట్యాంక్ ఉంటుంది. బ్యాటరీతో కలిపి స్ప్రెయర్ బరువు 13 కిలోల బరువు ఉంటుంది. ప్రతీ ఎకరాం పొలంలో పిచికారి అనంతరం బ్యార్టీ మార్చుకోవాల్సి ఉంటుంది. కెమెరా ఆధారంగా పిచికారి ఒకే స్థాయిలో మందును పిచికారీ చేసే అవకాశం ఉంది. ప్రభుత్వం డ్రోన్ స్ప్రేలను సబ్సిడీలపై అందించాలని రైతులు కోరుతున్నారు.

డ్రోన్‌తో పిచికారీ చేయడం బాగుంది

• నాగస్వామి, రైతు, డొంకేశ్వర్



వరి, మక్క పంటకు డ్రోన్‌తో పురుగు మందును కలిపి పిచికారీ చేయించాను. కూలీలు కొరత ఉండడంతో డ్రోన్ స్ప్రేతో పిచికారీ చేయించాను. కూలీలతో స్ప్రే చేయడం వల్ల పంటకు ఒక్కో చోట ఎక్కువమందు పడే అవకాశం ఉంది. డ్రోన్‌తో స్ప్రే చేయడం వల్ల మందు ఒకే స్తాయిలో పంటకు అందుతుంది. సమయం ఆదాతో మంచి ఫలితం వచ్చింది.

అంగన్‌వాడీ పర్యవేక్షకురాలి డిప్యుటేషన్ రద్దు

ఎడపల్లి, ఆగస్టు12 (ఆంధ్రజ్యోతి): ఎడపల్లి మండలంలోని ఎడపల్లి సెక్టార్‌కు డిప్యూటేషన్ పై వచ్చిన పర్యవేక్షకురాలు విజయరాణి డిప్యుటేషన్ రద్దు చేసినట్లు జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారిని రసూల్‌బీ తెలిపారు. ఇటీవల జరిగిన కొన్ని ఘటనలో విధుల పట్ల నిర్లక్ష్యం వహించడంతో డిప్యుటేషన్ రద్దు చేసినట్లు తెలిసింది. వివరాల్లోకి వెలితే ఎడపల్లి మండల కేంద్రంలోని 3వ నంబరు అంగన్ వాడీ కేంద్రం నుంచి గత పది రోజుల క్రితం బియ్యం, పాలు, బాలామృతంను కొందరు బయట వ్యక్తులు అక్రమంగా తరలిస్తుండగా స్థానికులు పట్టుకుని పోలీసులకు అప్పగించడంతో పోలీసులు దర్యాప్తు జరిపి అంగన్‌వాడీ టీచర్, ఆయమ్మ, అక్రమంగా తరలిస్తున్న వ్యక్తులపై కేసు నమోదు చేశారు. ఈ విషయం తెలుసుకున్న అంగన్‌వాడీ సీడీపీఓ పద్మ విచారణకు ఆదేశించడంతో బోధన్ డివిజన్‌కు చెందిన పర్యవేక్షకురాల్లతో విచారణ చేపట్టగా అక్రమంగా బియ్యం, పాలు, బాలామృతం తరలించడం నిజమే అని తేలడంతో అంగన్‌వాడీ పర్యవేక్షకురాలి డిప్యుటేషన్ రద్దుచేస్తూ అంగన్‌వాడీ టీచర్, ఆయమ్మలకు షోకాజ్ నోటీసులు అందించినట్లు సీడీపీఓ పద్మ తెలిపారు. తదుపరి చర్యలకు విచారణ నివేదికను ఉన్నతాధికారులకు నివేదించి కేంద్రంలో పిల్లలకు అందించే పౌష్టికాహారాన్ని అక్రమంగా తరలించిన వ్యక్తులపైచర్యలుతీసుకునేలా చూస్తామన్నారు.

అధికారులు సమయపాలన పాటించాలి

» విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు
» ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి



ఇసన్నపల్లిలో పాఠశాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

దోమకొండ (బీబీపేట), ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): సమయపాలన పాటించాలని ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి అధికారులను సూచించారు. దోమకొండ, బీబీపేట మండలాల్లో మంగళవారం ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి ప్రభుత్వశాఖ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు సక్రమంగా ప్రజలకు సేవలను అందించాలని, విధినిర్వహణలో సమయపాలన తప్పకుండా పాటించాలన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించేలా అధికారులు ఎవరైనా ప్రవర్తిస్తే వారిపట్ల కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆయాశాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలలను తనిఖీ చేసిన ఎమ్మెల్యే

భిక్కనూరు: మండలంలోని బాగిర్తిపల్లి, ఇసన్నపల్లి గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలను ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకుని పాఠశాలల పరిసరాలను పరిశీలించి ఉపాధ్యాయుల, విద్యార్థుల, మధ్యాహ్న భోజన రికార్డులను పరిశీలించారు. ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమయపాలన పాటించి విద్యార్థులకు అర్థమయ్యే విధంగా పాఠాలు బోధించాలన్నారు. ఏమైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో ఆయాపాఠశాలల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

నిధులు రావు.. జీపీల్లో అభివృద్ధి జరగదు!

» గ్రామాల్లో పడకేసిన పారిశుధ్యం
» అస్తవ్యస్తంగా మురుగు కాల్వలు
» నిధుల్లేక అవస్థలు పడుతున్న జీపీ సిబ్బంది



అధ్వానంగా ఉన్న మురికి కాల్వలు

మహమ్మద్‌నగర్, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): గ్రామ పంచాయతీలకు నిధులు కరువయ్యాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి రావాల్సిన గ్రాంట్లు రాకపోవడంతో అభివృద్ధి పరిపాలన కుంటుపడుతోంది. స్థానికంగావచ్చే పనుల ఆధారంగానే సిబ్బంది జీతభత్యాలు చెల్లిస్తున్నారు. అత్యవసర పనులకు పంచాయతీలో రూపాయి లేక వాటిని ఎలా ఖర్చు చేసేదని గ్రామ పంచాయతీ కార్యదర్శులు తలలు పట్టుకుంటున్నారు. తాగునీటి ఎద్దడి నివారణ మరమ్మతు పనులకు మిషన్‌భగీరథ నుంచి నిధులు రాకపోవడంతో పంచాయతీలపైనే భారం పడుతోంది. దీంతో కొన్నిచోట్ల అత్యవసర పనులకు గ్రామ పంచాయతీ కార్యదర్శులు సొంతంగా డబ్బులు ఖర్చు చేస్తున్నారు. సొంత డబ్బులు ఖర్చు చేసి పనులు చేసిన వాటి బిల్లులు కూడా ఇప్పటివరకు రాకపోవడంతో గ్రామ కార్యదర్శులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఏడాదిన్నర కాలం గడుస్తున్నా పంచాయతీలో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతుండగా, కేంద్ర ప్రభుత్వం విడుదల చేసే 15వ ఆర్థిక సంఘం నిధులు, రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసే స్టేట్ ఫైనాన్స్ నిధులు విడుదల కాకపోవడంతో పంచాయతీలలో కుంటుపడింది. ఇందుకు కారణం ఏడాదిన్నర కాలంగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడమే కారణమని విమర్శలు వినిపిస్తున్నాయి.

ఏడాదిగా ప్రత్యే అధికారుల పాలన

గత ఏడాది జనవరిలోనే గ్రామ పంచాయతీ పాలకవర్గాల పదవీకాలం ముగిసింది. ఫిబ్రవరి నుంచి ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతోంది. మండల పరిషత్‌ల పదవీకాలం కూడా జూలైలో నే ముగిసింది. మున్సిపాలిటీల పాలకవర్గాల పదవీకాలం సైతం ముగిసింది. అన్ని స్థానిక సంస్థల్లో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతోంది. పాలకవర్గాలు ఉన్నంత కాలమే కేంద్రప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం నిధులను విడుదల చేసింది. ఆ తర్వాత నుం చి నిధుల విడుదలను నిలిపివేసింది. ఇటీవల జరిగిన పార్లమెంట్ సమావేశాల్లో మెదక్ ఎంపీ రఘునందన్ రావు 15వ ఆర్థిక సంఘం నిధుల విడుదలపై కేంద్రాన్ని ప్రశ్నించగా.. కేంద్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎస్పీ సింగ్ భగీర స్పందించారు. చట్టబద్ధంగా ఎన్నికైన స్థానిక సంస్థలకే నిధులు విడుదల చేస్తామని, పంచాయతీలకు 2023-24కు 15వ ఆర్థిక సంఘం కేటాయించిన గ్రాంట్లు వాయిదా పడిందని స్పష్టం చేశారు. ఏడాదిన్నర కాలంగా పంచాయతీ ఎన్నికలు ఆ తర్వాత మండల, జిల్లా, జిల్లా పరిషత్ ఎన్నికలను నిర్వహించకపోవడంతో గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడిందని, ఏడాదిన్నర గడుస్తున్నా పాలకవర్గాలు చేసిన అభివృద్ధి పనులకు పెట్టిన డబ్బులకు బిల్లులు రాక గ్రామ పంచాయతీ కార్యదర్శులు, మాజీ సర్పంచ్‌లు తీవ్ర ఇబ్బందులుకు గురవుతు న్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి వెంటనే స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని, కుంటుపడుతున్న గ్రామాలు అభివృద్ధి చెందాలంటే ప్రజాప్రతినిధులు ఉండాలంటే ప్రజాప్రతినిధులు ఉండాలని ప్రజలు, గ్రాపంచాయతీ అధికారులు కోరుతున్నారు.

శభాష్ పోలీస్

● రోడ్డుపై గుంతలను పూడ్చిన రక్షక భటులు

ఎడపల్లి, ఆగస్టు12 (ఆంధ్రజ్యోతి): మండ ల కేంద్రంలోని బోధన్-నిజామాబాద్ ప్రధాన రహదారిలోని ఎడపల్లి రైల్వే గేటు వద్ద ప్రమాదకరంగా ఏర్పడ్డ గుంతలను మంగళ వారం ఎడపల్లి ఎస్సై ముత్యాల రమ తన సిబ్బందితో పూడ్చి వేయించారు. దీంతో వాహ నదారులు, గ్రామస్థులు ఎస్సై రమకు కృతజ్ఞతలు తెలిపారు.



రోడ్డుపై గుంతలను పూడ్చే పనులు చేయిస్తున్న ఎస్సై రమ

ప్రతీ మహిళను సంఘంలో చేర్పించాలి

» డీపీఎం సాయిలు



మద్నూర్ మహిళా సమైక్య సమావేశంలో మాట్లాడుతున్న డీపీఎం

మద్నూర్, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): ప్రతీ మహిళను సంఘంలో చేర్పించాలని డీపీఎం సాయిలు అన్నారు. మండల కేంద్రం లోని మహిళా సమాఖ్య కార్యాలయంలో గ్రామ సంఘం అసిస్టెంట్లు, గ్రామ సంఘం అధ్యక్షులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డీపీఎం సాయిలు మాట్లాడుతూ మండలంలో ఉన్న పేద, నిరుపేద కుటుంబాలలో ఉన్న సంఘంలో లేని వారిని ఇంటింటి సర్వే ద్వారా గుర్తించి, వారిని మహిళా సంఘాల్లో చేర్పించాలని సూచించారు. 60 ఏళ్లు నిండిన వృద్ధ మహిళలను గుర్తించి వారిని వృద్ధసంఘాలుగా ఏర్పాటుచేయడం, దివ్యాంగులను గుర్తించి వారిని వికలాంగుల సంఘాలగా తయారు చేయడం, కిశోర బాలికలను గుర్తించి వారిని కూడా సంఘాలుగా ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. కొత్తగా ఏర్పడిన సంఘాలకు బ్యాంకు ఖాతా ఓపెన్ చేయడంతో పాటు వారికి ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని పథకాలు, అవకాశాలను కల్పించడం జరుగుతుందని తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని అంది వచ్చినా అవకాశాలను ఉపయోగించుకోవాలని కోరారు. బ్యాంకు నుంచి తీసుకున్న రుణాలను వివిధ ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలకు ఉపయోగించుకోవాలని అదనపు ఆదాయం పెంపొందించు కోవాలని చెప్పారు. కార్యక్రమంలో ఏపీఎం జగదీష్ ఆయా గ్రామ సంఘాల నుంచి వచ్చిన గ్రామ సంఘం అసిస్టెంట్లు, గ్రామ సంఘ అధ్యక్షులు మండల సమాఖ్య అధ్యక్షురాలు రేణుక సీసీలు, సిబ్బంది పాల్గొన్నారు.

రైతులంతా ఐక్యంగా ఉండాలి

పెద్దకొడప్‌గల్, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలో ఉన్న రైతులంతా ఐక్యంగా ఉండి తమ సమస్యలను తామే పరిష్కరించుకుందామని భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా అధ్యక్షుడు విఠల్‌రెడ్డి రైతులకు పిలుపునిచ్చారు. మంగళవారం పెద్ద కొడప్‌గల్ మండల కేంద్రంలో నిర్వహించిన రైతు సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. ప్రస్తుత తరుణంలో రైతులకు అనేక సమస్యలున్నాయని, వాటిని రైతులు ఐక్యంగా ఉండి పరిష్కరించుకుందామని సూచించారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం భారతీయ కిసాన్‌సంఘ్ ముందుండి పోరాటం చేస్తుందని అన్నారు. దేశవ్యాప్తంగా చూస్తే ఏ రంగం వారికైనా సంఘాలు ఉన్నాయని, అవి వారి సమస్యల కోసం పోరాటం చేస్తున్నాయనే విషయం గుర్తుకు చేశారు. సీజన్ వారిగీ తీసుకుంటే విత్తనం వేసే కాలం మొదలుకుని పంట చేతికి వచ్చేవరకు అనేక సమస్యలుంటాయని, వాటిని సంఘంగా ఉండి సాధించుకోవాలని పిలుపునిచ్చారు. రైతులు తమ పొలాల వద్ద ట్రాన్స్‌ఫార్మర్లు పాడయితే వాహనాలు మాట్లాడుకుని వాటిని మరమ్మతులకు తరలిస్తుంటారని, అలా కాకుండా 1912 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్‌చేస్తే వారేవచ్చి రిపేర్ చేసుకొస్తారని తెలిపారు. కార్యక్రమంలో బాన్సువాడ డివిజన్ అధ్యక్షుడు హనుమంత్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి శంకర్ సీనియర్ నాయకులు హనుమంత్‌రావ్, తానాజీ, మహేందర్, కుమార్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

ఏకగ్రీంగా మండల కమిటీ ఎన్నిక

మండల భారతీయ కిసాన్ సంఘ్ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా బస్వరాజ్ దేశాయ్, ఉపాధ్యక్షుడిగా జైత్రాం, గీరప్ప, కార్యదర్శిగా బోడ రాజు, సహాయ కార్యదర్శిగా మల్లిఖార్జున్, రంజిత్, సభ్యులుగా గురుదాస్, గోపాల్ సింగ్, జైపాల్, అంజయ్య, రాజులను ఎన్నుకున్నారు.

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అమలుచేయాలని ఆందోళన



ఐలాపూర్‌లో పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం ఇస్తున్న నాయకులు

నందిపేట, ఆగస్టు12(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఇందిరమ్మ ఆత్మీయ భరోస పథకం అమలు హామీని వెంటనే అమలు చేయాలని మంగళవారం నందిపేట మండలంలోని ఐలాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం ఏదుట ఆందోళన చేపట్టారు. వ్యవసాయ కార్మికులకు రూ.12వేల చొప్పున ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రము ఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెంటనే పథకం అమలు పై ప్రకటన చేయాలని అఖిల భారత ప్రగతి శీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకు లు గంగాధర్ ఐలాపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి సాయి కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు దశరత్, కిషన్, ప్రకాష్, విఠల్, నషీర్ బాయ్, నవీన్, మల్లయ్య, సుమన్ తదితరులు ఉన్నారు.

రోడ్డు పనులు పూర్తయ్యేదెన్నడో?

» దోంచంద నుంచి తడపాకల్‌కు నిలిచిన బీటీ రోడ్డు పనులు
» రేండేళ్లు కావస్తున్నా పూర్తి కాని పనులు

ఏర్గట్ల, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని దోంచంద నుంచి తడపాకల్ వరకు బీటీ రోడ్డు పనులు ప్రారంభమై రెండేళ్లు కావస్తున్నా నేటికీ పనులు పూర్తి కావడం లేదు. పనులు పూర్తయితే రాకపోకలకు ఇబ్బందులు తప్పుతాయని ఆ ప్రాంత రైతులు, ప్రయాణికులు ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్నప్పుడు వేముల ప్రశాంత్ రెడ్డి దోంచంద నుంచి తడపాకల్ వరకు 3కిలోమీటర్ల 700 మీటర్ల వరకు ఎస్‌సీ సబ్‌ప్లాన్ నిధుల నుంచి రూ.3 కోట్ల 92 లక్షలు మంజూరు చేయించారు. శంకుస్థాపన చేసి పనులు సైతం ప్రారంభించారు. అయితే పనులు ప్రారంభించిన కాంట్రాక్టర్ బీటీ రోడ్డు నిర్మాణంలో భాగంగా మట్టి వేసి దానిపై కంకర వేసి అక్కడక్కడ కల్లర్టులు నిర్మాణాలు చేసి చేతులు దులుపుకోవడంతో రోడ్డు పనులు నిలిచిపోయాయి. అయితే దోంచంద తడపాకల్ గ్రామాలకు చెందిన రైతులు తమ వ్యవసాయ క్షేత్రాలకు రోడ్డు పడిందని ఆశతో ఉన్న వారికి నిరాశే ఎదురైంది. రోడ్డు నిర్మాణంలో భాగంగా వేసిన కంకర రోడ్డుపై తమ వ్యవసాయా క్షేత్రాలకు వెళ్ళడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి రోడ్డు పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని రైతులు వాహనదారులు కోరుతున్నారు.

దోంచంద తడపాకల్ గ్రామాల మధ్య మట్టి, కంకర వేసిన రోడ్డు





భూభారతి దరఖాస్తులపై రెవెన్యూ అధికారులతో సమీక్షా నిర్వహిస్తున్న కలెక్టర్ వినయ్‌కృష్ణా రెడ్డి

నందిపేటలో కలెక్టర్ హల్‌చల్

నందిపేట, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో మంగళ వారం కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి హల్‌చల్ చేశారు. తహసీల్దార్, మండల పరిషత్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పశు వైద్యశాల, అగ్నిమాపక కేంద్రం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఎరువుల గోడౌన్ వంటి ప్రభుత్వ కార్యాలయాల ఆకస్మిక తనిఖీలతో అధికారులను హడలెత్తించారు. ఆయా శాఖల అధికారులు, సిబ్బందితో వేర్వేరుగా సమీక్షా సమావేశాలు నిర్వహించారు. విధుల్లో అలసత్వం ప్రదర్శించే అధికారులు, సిబ్బందిపై వేటు తప్పదని కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి హెచ్చరించారు.

వంద శాతం ఫేస్ రికగ్నేషన్ హాజరు చేపట్టాలి..

ప్రభుత్వ పాఠశాలల్లో 100 శాతం ఫేస్ రికగ్నేషన్ హాజరు సంపూర్ణంగా చేపట్టాలని కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి ఆదేశించారు. ఏవైనా సాంకేతిక ఇబ్బందులు ఉంటే వెంటనే పరిష్కరించుకోవాలన్నారు. ఎఫ్ఆర్ఎస్ ప్రతిరోజూ అమలయ్యే విధంగా ప్రధానోపాధ్యాయులు పర్యవేక్షణ చేయాలని సూచించారు. మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం ఆహారం అందించాలన్నారు.

సుఖ ప్రసవాలు చేసుకునేలా అవగాహన కల్పించాలి..

గర్భిణులు స్థానిక ప్రథమిక ఆరోగ్య కేంద్రాలలోనే సుఖ ప్రసవాలు చేసుకునేలా అవగాహన కల్పించాలని మండల వైద్యాధికారి ప్రవీణ్‌ను కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి ఆదేశించారు. హైరిస్క్ కేసులను ఏరియా, జిల్లా ఆస్పత్రికి రిఫర్ చేయాలని సూచించారు. డెలివరీ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రులలో మాతా, శిశువు మరణాలు ఉండకూడదని, ఎక్కడైనా లింగనిర్ధారణ పరీక్షలు చేస్తే తమ దృష్టికి తేవాలని, ఆ సెంటర్లపై కఠిన నిర్ణయాలు ఉంటాయని కలెక్టర్ స్పష్టం చేశారు. విష జ్వరాలు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు.

రైతులకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉంచాలి

రైతులకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉంచాలని మండల వ్యవసాయ అధికారి రాంబాబును కలెక్టర్ ఆదేశించారు. ఎరువుల గోడౌన్‌లో ఎరువులు ఉన్నప్పటికి ఇండెంట్ పెట్టి ముందుగానే కొత్త స్టాక్ తెప్పించుకోవాలన్నారు.

అర్జీల పరిష్కారంలో జాప్యం చేయరాదు

భూ భారతి దరఖాస్తులు, అర్జీల పరిష్కారంలో జాప్యం చేయరాదని, విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే ఉపేక్షించేది లేదని కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి రెవెన్యూ అధికారులు, సిబ్బందిని హెచ్చరించారు. ఇప్పటి వరకు ఎన్ని దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి, ఎంత మందికి నోటీసులు ఇచ్చారని సిబ్బందిని ప్రశ్నించారు. ఈ నెల 13న జరగనున్న ఇందిరమ్మ ఇళ్ల మార్కింగ్ మహామేళాలో లబ్ధిదారులు పాల్గొనాలన్నారు. ప్రతీ లబ్ధిదారుడు మార్కింగ్ చేసుకునేలా చర్యలు చేపట్టాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ రావును ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఫైర్ స్టేషన్ అధికారి నర్సింగ్ రావు, పశు వైద్యాధికారి నితీష్ తదితరులు ఉన్నారు.

ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలి

మాక్లూర్, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి అధికారులకు సూచించారు. మంగళవారం పోలీస్ కమిషనర్ సాయి చైతన్యతో కలిసి 63వ జాతీయ రహదారిపై ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్‌లను పరిశీలించారు. మాక్లూర్ మండలం మానిక్‌బండర్ చౌరస్తా వద్ద ప్రధాన రహదారిపై ఎక్కువగా ప్రమాదాలు జరిగేందుకు గల కారణాల గురించి జాతీయ రహదారుల సంస్థ పోలీస్, రోడ్లు భవనాలు పంచాయితీ రాజ్, రవాణా తదితర శాఖ అధికారులతో కలెక్టర్, సీపీలు చర్చించారు. బ్లాక్ స్పాట్‌లను పరిశీలించిన అధికార బృందంలో జాతీయ రహదారుల సంస్థ ఈఈ మల్లారెడ్డి, ప్రాజెక్టు డైరెక్టర్ అజయ్, జిల్లా రవాణా శాఖ అధికారి ఉమ మహేశ్వర్‌రావు, ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ, ఆర్మూర్ ఏసీపీ వెంకటేశ్వర్‌రెడ్డి, ఈఎంఆర్ఐ రామలింగేశ్వర్‌రెడ్డి తదితరులున్నారు.

రేషన్ కార్డుల పంపిణీ

మోపాల్, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): నిజామాబాద్ రూరల్ మండలంలోని మల్కాపూర్(ఏ) గ్రామంలో మంగళవారం 93 మందికి రేషన్ కార్డులను పంపిణీ చేసినట్లు కాంగ్రెస్ నాయకుడు గొడ్డెళ్ల శ్రీనివాస్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల కాలంలో ఏ ఒక్క పేదలకు రేషన్ కార్డులు పంపిణీ చేయలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో గాంధారి బాగారెడ్డి, స్థానిక నాయకులు, తదితరులు ఉన్నారు.

తండాలకు సర్వీస్ రోడ్డు వేయాలి

ఇందల్వాయి, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రూప్లనాయక్, దేవి, ఎత్తు తండా 44వ జాతీయ రహదారిపై తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని వెంటనే ఆయా గ్రామాలకు సర్వీస్ రోడ్డు వేయాలని కోరుతూ మాజీ ఎంపీపీ రమేష్ నాయక్ ఆధ్వర్యంలో 44వ జాతీయ రహదారి పీడీ శ్రీనివాస్ రావుకు ఆయా తండాల పెద్దలు మంగళవారం వినతి పత్రాన్ని సమర్పించారు. దీంతో పీడీ శ్రీనివాస్ సానుకూలంగా స్పందించి స్థలాన్ని పరిశీలించి సర్వీస్ రోడ్డుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఇందులో మాజీ ఎంపీపీ రమేష్ నాయక్, సదర్ నాయక్, రాజు నాయక్, శివరాం నాయక్ పాల్గొన్నారు.

బీజేపీలో చేరిన కాంగ్రెస్ నాయకులు

మోపాల్, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ మండలం నాయకులు బోడ మహేందర్ బీజేపీలో చేరారు. మంగళవారం మండలంలోని నర్సింగ్‌పల్లి గ్రామానికి వచ్చిన ఎంపీ అర్వింద్, పార్టీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ నాయకులు బీజేపీలో చేరారు. ప్రధానమంత్రి మోదీ దేశ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నారని ఆయన పథకాలకు, అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు మహేందర్ తెలిపారు.

సీతారాం ఏచూరికి ఘన నివాళులు

నిజామాబాద్ కల్చరల్, ఆగస్టు 12(ఆంధ్రజ్యోతి): సీపీఎం జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి 73వ జయంతిని పురస్కరించుకొని సీపీఎం ఘనంగా నివాళులర్పించింది. మంగళవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి రమేష్‌బాబు, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు సుజాత, విఘ్నేష్, నర్సయ్య, దీపిక, నారాయణ, ఉద్దవ్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ టీచర్లకు ఆన్‌లైన్ విధానాన్ని రద్దు చేయాలి

నిజామాబాద్ కల్చరల్, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): అంగన్‌వాడీ టీచర్లకు ఆన్‌లైన్ రిపోర్ట్ మూలంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆన్‌లైన్ విధానాన్ని రద్దు చేసి కేంద్రాలను బలోపేతం చేయాలని సీఐటీయూ నాయకుడు రమేష్‌బాబు డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలో అంగన్‌వాడీ టీచర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం వెంటనే ఆన్‌లైన్ విధానాన్ని రద్దు చేయాలని అన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్, ఐసీడీఎస్ జిల్లా అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ జిల్లా కార్యదర్శి స్వర్ణ, కోశాధికారి చంద్రకళ, జిల్లా ఉపాధ్యక్షురాలు మంగదేవి, జ్యోతి, యమున, జగదాంబ, వాణి, అనిష్, సందీప్ పాల్గొన్నారు.

ప్రతి ఇంటిపైన జాతీయ జెండా ఎగరాలి

- దేశ సమైక్యత కోసమే తిరంగా ర్యాలీ
- అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ
- భారత్ మాతాకి జై.. వందే మాతరం నినాదాలతో మారుమోగిన నగరం



భారతమాత విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే, నగరంలో తిరంగా ర్యాలీ

సుభాష్‌నగర్, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఇంటిపైన జాతీయ జెండా ఎగరవేయాలని, దేశ సమైక్యత జాతీయత ఐక్యతను చాటి చెప్పేందుకే భారీ తిరంగా ర్యాలీ అని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్త అన్నారు. మంగళవారం బీజేపీ ఆధ్వర్యంలో గాంధీచౌక్ నుంచి తిలక్ గార్డెన్ వరకు భారీ తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్త, బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ పటేల్ కులాచారి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. భారత స్వాతంత్ర్యం కోసం ఎందరో బలిదానాల కారణంగా ఈరోజు స్వేచ్ఛావాయువును పీల్చుకోగలుగుతున్నామని అన్నారు. అమరుల త్యాగాలను స్మరించుకుంటూ భారతదేశ ఐక్యతను జాతీయతను దేశభక్తిని ప్రపంచ దేశాలకు చాటి చెప్పే విధంగా భారతదేశం అంతటా మోదీ పిలుపు మేరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. నేటి తరాలు భగత్‌సింగ్, చంద్రశేఖర్ ఆజాద్, సుభాష్‌చంద్రబోస్, ఝాన్సీలక్ష్మిబాయి లాంటి వీరులను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లవల్సిన అవసరం ఉందన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్‌పటేల్ కులాచారి మాట్లాడుతూ.. నరేంద్రమోదీ నాయకత్వంలో భారత్ ఆర్థిక రక్షణ, సాంకేతిక రంగాల్లో అగ్రగామిగా ఎదుగుతుందన్నారు. ఆగస్టు 6 నుంచి 15వ తేదీ వరకు దేశవ్యాప్తంగా జరుగుతున్న హర్ గర్ తిరంగా ర్యాలీ పతాక యాత్రలో అవగాహన కార్యక్రమాల్లో ప్రజలు ఉత్సాహంగా పాల్గొని ప్రతీ ఇంటిపై జాతీయ పతకాలతో ముస్తాబు చేయాలని పిలుపునిచ్చారు. ర్యాలీ మొత్తం భారత్ మాతాకి జై... వందే మాతరం నినాదాలతో మార్మోగింది. యువత, బీజేపీ నాయకులు దేశభక్తి గీతాలకు నృత్యాలు చేశారు. ఈ ర్యాలీలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు పోతన్‌కర్ లక్ష్మీనారాయణ, న్యాలంరాజు, నాగొళ్ల లక్ష్మీనారాయణ, స్రవంతిరెడ్డి, రాంచందర్, ఆమందు విజయ్‌కృష్ణ, రణదీప్, సతీష్‌రెడ్డి, విపుల్‌రావు, మహిళామోర్చా అధ్యక్షుడు పంచరెడ్డి ప్రవళిక, మాజీ కార్పొరేటర్లు, బీజేపీ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రధాని మోదీ గుప్పిట ఎన్నికల కమిషన్

- దొంగ ఓట్లతో అధికారంలోకి కేంద్ర ప్రభుత్వం
- రాహుల్‌గాంధీ నిజాయితీ గల నేత
- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి



రోడ్డుపై బైఠాయించిన కాంగ్రెస్ నాయకులు

సుభాష్‌నగర్, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): దేశంలో ఎన్నికల కమిషన్‌ను ప్రధాని మోదీ గుప్పిట్లో పెట్టుకున్నాడని, దొంగ ఓట్లతోనే మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి అన్నారు. దేశంలో ఎన్నికల కమిషన్‌ను అడ్డు పెట్టుకొని మోదీ ఓట్ల దొంగతనం చేశాడని నిరసిస్తూ మంగళవారం జిల్లా కేంద్రంలోని ధర్నాచౌక్ వద్ద జిల్లా అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి, నగర అధ్యక్షుడు కేశవేణు ఆధ్వర్యంలో ప్రధాని మోదీ దిష్టి బొమ్మను దహనం చేశారు. దిష్టిబొమ్మను కాంగ్రెస్ నాయకులు దహనం చేయబోగా పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. దీంతో కాంగ్రెస్ నాయకులకు, పోలీసులకు మధ్య తోపులాట జరిగింది. కొద్దిసేపు ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలో కాంగ్రెస్ నాయకులు రోడ్డుపై బైఠాయించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు మానవహారంగా ఏర్పడి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. రాహుల్‌గాంధీ ఓట్లలో దొంగతనం జరిగిందని బయటపెట్టగానే ఎన్నికల కమిషన్ తన అధికారిక వెబ్‌సైట్‌ను ఫ్రీజ్ చేసిందన్నారు. కమిషన్ తప్పు చేయకుంటే వెబ్‌సైట్‌ను ఎందుకు నిలిపివేశారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. దేశంలో నిజాయితీగల నాయకుడు రాహుల్‌గాంధీ అని అన్నారు. నగర అధ్యక్షుడు కేశవేణు మాట్లాడుతూ.. దొంగ ఓట్లతో అధికారంలోకి వచ్చిన నరేంద్రమోదీ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి రాంభూపాల్, రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ మెంబర్ రామకృష్ణ, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు విపుల్‌గౌడ్, ఎన్ఎస్‌యూఐ ప్రధాన కార్యదర్శి వేణురాజ్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రత్నాకర్, జిల్లా ఓబీసీ అధ్యక్షుడు నరేందర్‌గౌడ్, ఎస్సీసెల్ అధ్యక్షుడు లింగం, ఎస్టీసెల్ అధ్యక్షుడు యాదగిరి, యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు, నగర ఎస్సీసెల్ అధ్యక్షుడు పాల్గొన్నారు.



మార్కెట్ యార్డును పరిశీలిస్తున్న చైర్మన్ ముప్ప గంగారెడ్డి

గాంధీగంజ్‌ను పరిశీలించిన ఏఎంసీ చైర్మన్

మోపాల్, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): నగరంలోని గాంధీగంజ్‌లో ఆక్రమణలను టౌన్ ప్లానింగ్, రెవెన్యూ అధికారులతో కలిసి నిజామాబాద్ ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి మంగళవారం పరిశీలించారు. ఇటీవల గాంధీగంజ్‌లో కలెక్టర్ పర్యటించిన సమయంలో ఆక్రమణలు, తదితర అంశాలను చైర్మన్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన విషయం తెలిసిందే. చైర్మన్ విజ్ఞప్తి మేరకు కలెక్టర్ ఆదేశానుసారం మున్సిపల్, రెవెన్యూ అధికారులు గాంధీగంజ్‌ను పరిశీలించారు. ఆయన వెంట టౌన్ ప్లానింగ్ ఏసీపీ టి శ్రీనివాస్, టీపీఓ ప్రదీప్‌కుమార్, నిజామాబాద్ నార్త్, సౌత్ తహసీల్దార్లు, గ్రేడ్ 3 సెక్రటరీ మధుసూదన్, సర్వేయర్లు, టీపీబీఓలు ఉన్నారు.

రైతులకు రుణాల పంపిణీ

మోపాల్, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): రైతుల అభివృద్ధి కోసం ప్రభుత్వం ఇస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలని డీసీసీబీ వైస్ చైర్మన్, బోర్గాం(పి) సొసైటీ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. మంగళవారం సొసైటీ ఆధ్వర్యంలో రైతులకు కర్షక్‌మిత్ర రుణాలను పంపిణీ చేశారు. ఆరుగురు రైతులకు 53లక్షల 60వేల రూపాయలను పంపిణీ చేశామని తెలిపారు. రైతులు ప్రైవేటు ఫైనాన్స్‌లలో అధిక వడ్డీలు తీసుకొని నష్టపోతున్నారని, ప్రభుత్వం ఇస్తున్న రుణాలతో మరింత అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ పాలకవర్గం సభ్యులు, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై పోలీసుల అవగాహన

డిచ్‌పల్లి, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని యానంపల్లి గ్రామంలో సైబర్ మోసాలపై మహిళ ఎస్సై సుమన గ్రామస్థులకు మంగళవారం అవగాహన కల్పించారు. గుర్తుతెలియని నెంబర్ల నుంచి ఫోన్‌లు వస్తే వాటిని రిసీవ్ చేసుకోవద్దని సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని అలాంటి కేసులపై పోలీసులను సంప్రదించి న్యాయం పొందాలని ఎస్సై సుమన సూచించారు. ఈ కార్యక్రమంలో సైబర్ వారియర్స్ నిర్మల జ్యోతి, ఏఎస్సై ముంతాజ్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

డ్రగ్స్, మత్తు పదార్థాలను నిషేధించాలి

సిరికొండ, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): యువతను నిర్వీర్యం చేస్తున్న డ్రగ్స్, మత్తు పదార్థాలు, గుట్కాలను నిషేధించాలని పీవైఎల్ రాష్ట్ర కమిటీ సభ్యుడు కొంకటి ఆశీష్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పీవైఎల్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం ఎస్సై రామకృష్ణకు వినతిపత్రం అందజేశారు. మండలంలో గంజాయి లాంటి మత్తు పదార్థాలు విచ్చలవిడిగా విక్రయాలు జరుగుతున్నాయని వీటిని అరికట్టడానికి ఎస్సై చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీవైఎల్ మండల సభ్యులు అక్షయ్, ప్రణీత్, పండరి, నరేష్, సుమన్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

టీయూలో ఘనంగా భోగ్ బండార్

డిచ్‌పల్లి, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ విశ్వవిద్యాలయంలో మంగళవారం తీజ్ నిమజ్జనం సందర్భంగా భోగ్ బండార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. విశ్వవిద్యాలయం ప్రొఫెసర్లు, నాన్ టీచింగ్, టీచింగ్ సిబ్బంది, విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థిని విద్యార్థులు, బంజారా సోదరులు పాల్గొన్నారు.

రంగనాథ్‌కు ఘన నివాళులు

నిజామాబాద్ కల్చరల్, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): జాతీయ గ్రంథాలయ శాస్త్ర పితామహుడు డాక్టర్ ఎస్ఆర్ రంగనాథ్ 134వ జయంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతరెడ్డి రాజరెడ్డి, సిబ్బంది నివాళులర్పించారు. మంగళవారం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు.

రైల్వే ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని ఎంపీకి వినతి

డిచ్‌పల్లి, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): డిచ్‌పల్లి రైల్వే స్టేషన్ ముందు ప్రజల సౌకర్యార్థం రైల్వే ఫుట్ ఓవర్ బ్రిడ్జిని నిర్మించాలని మంగళవారం ఎంపీ అర్వింద్‌కు ఘన్పూర్ వీడీసీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వీడీసీ సభ్యులు మాట్లాడుతూ ఘన్పూర్ గ్రామంలో అనేక ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నాయని ముఖ్యంగా కళాశాల, సెట్విన్ కంప్యూటర్, ప్రభుత్వాసుపత్రి, ఎంఆర్‌వో, ఎంపీడీవో కార్యాలయాలు ఉన్నాయని రైళ్లు వెళ్లే సమయంలో, రైల్వే గేటు సకాలంలో తెరుచుకోకపోవడంతో గంటల తరబడి వాహనాలు నిలిచిపోతున్నాయని పేర్కొన్నారు. ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని ఈ సందర్భంగా ఎంపీ అర్వింద్‌కు ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో ఘన్పూర్ బీజేపీ నాయకులు, వీడీసీ సభ్యులు, గ్రామస్తులు ఉన్నారు.

ఏబీవీపీ ఆధ్వర్యంలో హెల్ప్ డెస్క్

డిచ్‌పల్లి, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ తెలంగాణ యూనివర్సిటీ శాఖ ఆధ్వర్యంలో టీజీ ఎప్‌సెట్ 2025 తెలంగాణ యూనివర్సిటీలో మూడో ఫేస్ ద్వారా నూతన విద్యార్థులకు ప్రవేశాలు జరుగుతున్న సందర్భంగా విశ్వవిద్యాలయంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో మంగళవారం హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేసినట్లు యూనివర్సిటీ కార్యదర్శి సమీర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్ విద్యను ప్రతి ఒక్క విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని, అలాగే ఉన్నత విద్య కోసం ఉద్యోగ అవకాశాల కోసం మంచి కోర్సులు ఉన్నాయని అన్నారు. అడ్మిషన్ సమయంలో ఎలాంటి సందేహాలు ఉన్నా యూనివర్సిటీ ఏబీవీపీ శాఖను సంప్రదించాలని అన్నారు.

గ్రామ పంచాయతీల తనిఖీ

డిచ్‌పల్లి, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నడిపల్లి, రాంపూర్ గ్రామ పంచాయతీలను మంగళవారం జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన గ్రామాలలోని కంపోస్టు షెడ్‌లను సందర్శించి కంపోస్టులో ఎరువులను తయారు చేసే విధంగా చూడాలని సూచించారు. గ్రామంలో పారిశుద్ధ కార్యక్రమాలు నిర్వహించి సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నడిపల్లి, రాంపూర్ గ్రామ పంచాయతీల కార్యదర్శులు గంగాధర్, రాకేష్, ఆయా గ్రామ పంచాయతీల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'స్థానిక' సమరంలో బీసీలు డబుల్

(5వ పేజీ తరువాయి)

స్థానాల్లో గెలుపొందగా, మరో 97మంది జనరల్ స్థానాల్లో గెలుపొందారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో జిల్లాలో సర్పంచ్ స్థానాలు 545కు పెరగగా, జడ్పీటీసీ స్థానాలు 33కు పెరిగాయి. ఎంపీటీసీలు సైతం 307కు పెరిగాయి.

పెరగనున్న బీసీల ప్రాతినిధ్యం

జిల్లాలో 528గ్రామ పంచాయతీలకు గాను గత ఎన్నికల్లో 186మంది బీసీలు గెలుపొందగా ఈసారి 545స్థానాల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్‌లు అమలు చేస్తే సుమారు 228స్థానాలను బీసీలకు కేటాయించే అవకాశం ఉంటుంది. ఇంకా జనరల్ స్థానాల్లో బీసీలు గెలిచే అవకాశాలు కూడా ఉంటాయి. 33జడ్పీటీసీ స్థానాలకు గాను 12నుంచి 13స్థానాలు బీసీలకు కేటాయించే అవకాశం ఉంటుంది. 307ఎంపీటీసీ స్థానాలకు గాను 126 స్థానాలకుపైగా బీసీలకు కేటాయించే అవకాశం ఉంటుంది. 33ఎంపీపీల్లో 13మంది ఎంపీపీ పదవులు బీసీలకు కేటాయించే అవకాశం ఉంటుంది.

గత ఎన్నికల్లో ఇదీ పరిస్థితి..

2019లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో జిల్లాలో 27జడ్పీటీసీ స్థానాలకు గాను 6స్థానాలను బీసీ, జనరల్, బీసీ మహిళలకు కేటాయించారు. 7స్థానాల్లో జనరల్, 7 స్థానాల్లో మహిళ జనరల్‌కు కేటాయించారు. మొత్తం 13స్థానాల్లో బీసీలు గెలుపొందారు. 299ఎంపీటీసీ స్థానాలకు గాను ఎస్టీలకు 29స్థానాలు, ఎస్సీలకు 48, బీసీలకు 72, జనరల్ 150స్థానాలను కేటాయించారు.83మంది జనరల్ ఎంపీటీసీ స్థానాల్లో బీసీలు గెలుపొందారు. మొత్తం 155 మంది బీసీ ఎంపీటీసీలు గత ఎన్నికల్లో గెలుపొందారు. సర్పంచ్ ఎన్నికల్లో 530గ్రామ పంచాయతీలకు గాను 528గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించగా 89స్థానాలను బీసీలకు కేటాయించారు. 97జనరల్ స్థానాల్లో బీసీలు సర్పంచ్‌లుగా గెలిచారు. మొత్తం 186మంది బీసీ సర్పంచ్‌లు గత ఎన్నికల్లో గెలుపొందారు.

ఆర్మూర్ నుంచి కమ్మర్‌పల్లి వరకు 26 బ్లాక్ స్పాట్లు

(5వ పేజీ తరువాయి)

చేయించాలని, అప్రోచ్ రోడ్లవద్ద జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌హెచ్ పెర్కిట్ ఈఈ ఎ. మల్లారెడ్డి, ప్రాజెక్ట్ డైరెక్టర్ మంచిర్యాల అజయ్, ఆర్టీఏ అధికారి ఉమామహేశ్వర్‌రావు, ఆర్ అండ్‌బీ ఏఈ సతీష్, జిల్లా పంచాయతీరాజ్ కార్యాలయ సిబ్బంది రామకృష్ణ, ట్రాఫిక్ ఏసీపీ వెంకటేశ్వర్ రెడ్డి, 108 ఈఎంఆర్ఐ సర్విసెస్ రామలింగేశ్వర్ రెడ్డి, ఆర్మూర్ మునిసిపల్ కమిషనర్ రాజు, ఆర్మూర్ సబ్ డివిజన్ సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

72 గంటల్లో భారీ వర్ష సూచన

(5వ పేజీ తరువాయి)

తెగిపోవడం, ట్రాన్స్‌ఫార్మర్లు కూలిపోవడం వంటివి చోటుచేసుకున్న సందర్భాలలో యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని ట్రాన్స్‌కో ఎస్.ఈ రవీందర్ ను ఆదేశించారు. అన్ని పీహెచ్‌సీలు, ఆస్పత్రుల్లో సరిపడా మందుల స్టాక్ ను అందుబాటులో పెట్టుకుని, వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండేలా పర్యవేక్షణ చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రాజశ్రీని ఆదేశించారు. కాగా, భారీ వర్ష సూచన నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అన్ని విధాలుగా అప్రమత్తమై ఉన్నదని, ఎలాంటి పరిస్థితులు తలెత్తిన సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సన్నద్ధంగా ఉన్నామని, ప్రజలు ఆందోళనకు గురి కావద్దని ఈ సందర్భంగా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి భరోసా కల్పించారు. వీడియో కాన్ఫరెన్సులో ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

తగ్గిన సైకిల్ సవారీ

(5వ పేజీ తరువాయి)

వచ్చారనుకుంటా ఆగమని చెప్పు వెళ్తాడేమో అంటూ బయటకు వచ్చే గృహిణుల ఆరాటం ఆ శబ్దం నిత్యం శ్రవణ ఆనందం. నిత్యావసరాల నుంచి అవసరాలకు దూర ప్రాంతాలకు వెళ్లేందుకు ఒక్కప్పుడు సైకిల్ సామాన్యుడి పుష్పక విమానం. ఒక్కప్పుడు గ్రామీణ పట్టణ ప్రాంతాలలో ప్రతి నిత్యం సైకిల్ వినియోగం ఎక్కువగా ఉండేది. ట్రింగ్ ట్రింగ్ అనే శబ్దాలు మారుమోగేవి. రైతులు పొలం పనులకువెళ్లేందుకు వచ్చేటప్పుడు సైకిళ్లపై పశుగ్రాసం తీసుకుని ఇంటికి వచ్చేందుకు సైకిల్ ఎంతో ఉపయోగపడేది. తెల్లవారుజామునే గీత కార్మికులు సైకిల్‌కు తాటి మలువలు వేసుకుని వెళ్లి తాటికల్లు తెచ్చేవారు. పొద్దుపొద్దునే సైకిల్‌పై కూరగాయలు తీసుకుని ఊరురా చిరు వ్యాపారులు తిరిగేవారు. కూలీలు, ఉద్యోగులకు ప్రతి ఒక్కరికి తక్కువ పెట్టుబడితో సురక్షితంగా గమ్యాలకు చేర్చే వాహనం సైకిల్ ప్రధానంగా సైకిల్‌పై శబ్దంతో పాలవాళ్లు వచ్చారనేది అదో నమ్మకంగా ఉండేవి. సైకిల్ తొక్కడం అనేది ఆరోగ్య పరిరక్షణగా కలిసివచ్చేది.

ఆరు నెలల వరకు తల్లిపాలు తాగించాలి

సుభాష్‌నగర్, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): పుట్టినప్పటి నుంచి ఆరు నెలల వరకు పిల్లలకు తల్లిపాలు తాగించాలని డీఎంహెచ్‌వో రాజశ్రీ తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని నిజామాబాద్ పట్టణ ప్రాజెక్టు, మహాలక్ష్మి ఆసుపత్రి ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో రాజశ్రీ మాట్లాడుతూ.. పిల్లలకు ఆరు నెలలు నిండే వరకు తల్లిపాలు మాత్రమే అందించాలని, తల్లిపాలు అమృతంతో సమానం అని తెలిపారు. అనంతరం మహాలక్ష్మి ఆసుపత్రి డాక్టర్ హరికృష్ణ మాట్లాడుతూ.. తల్లిపాలు ఇవ్వడం వల్ల బిడ్డ ఆరోగ్యం బాగుంటుందని తెలిపారు. ఎదుగుతున్న క్రమంలో కూడా ఎలాంటి రోగాలు దరిచేరవని తెలిపారు. ప్రస్తుతం తల్లిపాలు ఇచ్చే శాతం పెరుగుతున్నప్పటికీ మరింత పెరగాలని అన్నారు. ప్రతి ఒక్కరు తల్లిపాలపై అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ కమీషన్ మెంబర్ సూదం లక్ష్మి, జిల్లా సంక్షేమ అధికారి రసూల్‌బీల్, ఆయుష్ జిల్లా ఇంచార్జి గంగాధర్, ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ లక్ష్మి, సీడీపీవో సౌందర్య, సూపర్‌వైజర్లు, మెప్మా సిబ్బంది, అంగన్‌వాడి సిబ్బంది పాల్గొన్నారు.

చికెన్ ధరలు

రకం	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	రూ.220	రూ.270	రూ. 290
వెన్‌కాబ్(కిలో)	రూ.230	రూ.280	రూ. 300

బంగారం ధరలు

బిస్కెట్ (10 గ్రా.)	ఆర్నమెంట్(10 గ్రా.)	వెండి(10 గ్రా.)
రూ.1,01,100	రూ.93,300	రూ.1200

సినిమా గైడ్ నిజామాబాద్

పీవీఆర్ మల్టీప్లెక్స్.. వేణుమాల్

స్క్రీన్-1 : మహావతార్ నరసింహా (11.05, 1.55,5.00, 8.00, 10.50)
స్క్రీన్-2 : అతడు (10.10)
: సూ ఫ్రమ్ సో (1.50,7.35,10.30)
:మహావతార నరసింహా (4.45)
స్క్రీన్-3 : :మహావతార నరసింహా (10.10)
: సయ్యార (హిందీ) (1.00)
: కింగ్డమ్ (4.10, 10.15) : వెపన్స్ (ఇంగ్లీష్) (7.25)
స్క్రీన్-4 : మాత్ర (10.00)
: వెపన్స్ (ఇంగ్లీష్) (12.40)
: బకాసుర రెస్టారెంట్ (3.30,10.25)
: అతడు (6.45)

ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్..

స్క్రీన్-1 : అతడు (10.30, 10.30)
: కింగ్డమ్ (1.35, 7.30)
: సూ ఫ్రమ్ సో (4.40)
స్క్రీన్-2 : సూ ఫ్రమ్ సో (1.40,7.30, 10.30)
: సర్ మేడమ్ (4.30)
స్క్రీన్-3 : మహావతార్ నరసింహా (11.00, 1.40, 4.30, 7.30, 10.30)

దేవి : మహావతార నరసింహా (3డి తెలుగు) (11.15, 2.15, 6.15, 9.15)
విజయ్ : అతడు (11.15, 2.15, 6.15, 9.15)
నటరాజ్ : బకాసుర రెస్టారెంట్ (11.15, 2.15, 6.15, 9.15)
లలితామహల్: కింగ్డమ్ (11.15, 2.15, 6.15, 9.15)

- నిజామాబాద్ అర్బన్